జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 335 | హైదరాబాద్, ఫిబ్రవరి 25 శనివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్ ఫిబ్రవరి 24 ప్రజా పాలన ప్రతినిధి : సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పాలకమండలికి ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈరోజు సమావేశమైన వెరెడ్ బోర్డు ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసింది. మార్చి 1 నుంచి 4 వ తేదీ వరకు కంటోన్మెంట్ ఎన్నికల ఓటర్ల సవరణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో మార్చి 4వ




తేదీ వరకు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ, మార్చి 6వ తేదీన ఓటర్ లిస్ట్ పై అబ్జెక్షన్స్ ఉంటే చెప్పాలని బోర్డు తెలిపింది.

మార్చి 23వ తేదిన ఫైనల్ ఓటర్ లిస్ట్ ను అధికారులు విడుదల చేయనున్నారు. మార్చి 28, 29 తేదీల్లో నామినేషన్ల ఘట్టం, మార్చి 29న లిస్టు సిద్ధమవుతుంది. ఏప్రిల్ 1వ తేదీ స్క్రూట్నీ, ఏప్రిల్ 6వ తేదీ వరకు నామినేషన్ల విత్ డ్రాలు, ఏప్రిల్ 10వ తేదీన సింబల్స్ కేటాయింపు జరుగుతుంది. అనంతరం ఎన్నికల ప్రచారం దాదాపు 20 రోజుల సాగనుంది. ఇక ఏప్రిల్ 30వ తేదీన ఎన్నికలు జరగనున్నట్లు బ్రిగేడియర్ సోమశంకర్ తో పాటు సీఈఓ మధుకర్ నాయక్ లు స్పష్టం చేశారు.

## లైఫ్‌సైన్స్ రంగంలో ప్రపంచ హబ్‌గా హైదరాబాద్: మంత్రి కేటీఆర్

హైదరాబాద్ ఫిబ్రవరి 24 ప్రజా పాలన ప్రతినిధి : ప్రపంచంలోని టాప్-10 ఫార్మాకంపెనీల్లో నాలుగు తెలంగాణలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఇప్పటికే లైఫ్ సైన్సెస్, ఫార్మారంగ, పర్యావరణ వ్యవస్థకు నిలయంగా ఉందని చెప్పారు. ఇక్కడ 8 వందలకుపైగా ఫార్మా, బయోటెక్ కంపెనీలు ఉ



న్నాయన్నారు. హెచ్ఐసీసీలో మూడు రోజులపాటు జరగనున్న బయో ఏషియా-2023 (%దీఅశీ 'ూంఋ%) సదస్సును మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రపంచంలోనే మూడింట ఒకవంతు వ్యాక్సిన్ల ఉత్పత్తి తెలంగాణలో జరుగుతున్నదని వెల్లడించారు. దేశీయ ఔషధ ఎగుమతుల్లో 30 శాతం, ఏపీఐ ఉత్పత్తిలో 40 శాతం, ఏపీఐ ఎగుమతుల్లో 50 శాతం తెలంగాణ నుంచే జరుగుతున్నదని చెప్పారు.

హైదరాబాద్‌లో బయో ఏషియా సదస్సు నిర్వహించడం ఆనందంగా ఉందని మంత్రి కేటీఆర్ చెప్పారు. లైఫ్ సైన్స్ రంగంలో ప్రపంచ హబ్‌గా హైదరాబాద్ అవతరించిందని చెప్పారు. హైదరాబాద్ ఫార్మాసిటీ వరల్డ్ లార్జెస్ట్ హబ్‌గా నిర్మాణం జరుగుతున్నదని తెలిపారు. గత ఏండేండ్లలోనే 3 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులు వచ్చాయన్నారు.

నగరంలో 20కిపైగా లైఫ్‌సైన్సెస్, మెడ్‌టెక్ ఇంక్యుబేటర్లు ఉన్నాయని తెలిపారు. లైఫ్‌సైన్సెస్ రంగం బలోపేతానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అనేక చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. శాస్త్రవేత్తలు, మేధావులు ఏకమై వైద్య సేవలందించేందుకు కృషి చేయాలని సూచించారు. 2023కుగాను 'జీనోమ్ వ్యాలీ' ఎక్సలెన్స్ అవార్డును ప్రొఫెసర్ రాబర్ట్ లాంగర్‌కు అందజేయనున్నామని చెప్పారు.

## ఆర్టీఐ ఖాళీ..

## ఒకే రోజు ఐదుగురు కమిషనర్లు పదవీ విరమణ

హైదరాబాద్ ఫిబ్రవరి 24 ప్రజా పాలన ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ (ఆర్టీఐ) ఖాళీ అయ్యింది. ఒకే రోజు ఐదుగురు కమిషనర్లు పదవీ విరమణ చేయడంతో ఆ కమిషన్?లో సిబ్బంది మాత్రమే మిగిలారు. 2017లో రాష్ట్ర సమాచార కమిషన్?ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం




నేతృత్వంలో ఏర్పాటైన త్రిసభ్య కమిటీ ఈ కమిషనర్లను ఎంపిక చేసింది. ప్రధాన కమిషనర్?గా బుద్దా మురళిని ప్రభుత్వం ఎంపిక చేసింది. ఆ తర్వాత సీనియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి, మైదా నారాయణ రెడ్డి, న్యాయవాదులు సయ్యద్ ఖలీలుల్లా, మహ్మద్ అమీర్ హుస్సేన్, గిరిజన విద్యార్థి శంకర్ నాయక్?లను కమిషనర్లుగా ఎంపిక చేసింది. వీరి నియామకానికి అప్పటి గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ ఉత్తర్వులు జారీ చేయడంతో.. అందరినీ ఒకేసారి కమిషనర్లుగా నియమించారు. ఇవాళ పదవి కాలానికి చివరి రోజు కావడంతో వీరంతా ఒకేరోజు పదవీ విరమణ చేశారు. ఇక బుద్దా మురళి జనవరిలోనే పదవీ విరమణ చేశారు. ఆయన తర్వాత ఎవరినీ ఇప్పటివరకు ప్రధాన కమిషనర్?గా ఎంపిక చేయలేదు.

## కుక్కల దాడిలో బాలుడి మృతి..

## ఎట్టకేలకు కేసు నమోదు చేసిన పోలీసులు

హైదరాబాద్ ఫిబ్రవరి 24 ప్రజా పాలన ప్రతినిధి : టీవీ9 వరుస కథనాలకు అంబర్‌పేట పోలీసులు స్పందించారు. కుక్క కాటుకు చనిపోయిన బాలుడి ఘటనలో ఎట్టకేలకు పోలీసులు కేసు నమోదు చేశారు. మూడు రోజుల లీగల్ ఒపీనియన్ తర్వాత కేసు నమోదు చేయడం గమనార్హం. సీఆర్పీసీ 174 కింద కేసు నమోదైంది. ఈ కేసులో ఎవరినీ నిందితులుగా చేర్చలేదు. బాలుడిని



ఎవరు చంపారనే విషయాన్ని ఎఫ్ఐఆర్ లో నమోదు చేయలేదు.

కాగా.. ప్రదీప్ అనే చిన్నారి తన తండ్రి సోదరితో కలిసి బయటకు వెళ్లిన సమయంలో.. ఒంటరిగా ఉన్నప్పుడు వీధి కుక్కలు వెంటపడ్డాయి. దీంతో బాలుడు భయపడిన వాటి నుంచి తప్పించుకునేందుకు పరుగులు తీశాడు. అయినా అవి వదలలేదు. ఒకదాని తర్వాత ఒకటిగా బాలుడిపై దాడి చేశాయి. కాళ్లు, చేతులను లాగడంతో బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలపాలైన కుమారుడిని తండ్రి ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

## ప్రీతిని కావాలనే వేధించాడు.. సంచలన విషయాలు బయటపెట్టిన సీపీ..

హైదరాబాద్ ఫిబ్రవరి 24 ప్రజా పాలన ప్రతినిధి :కాకతీయ మెడికల్ కాలేజీ మెడికో ప్రీతి ఆత్మహత్యాయత్నం కేసులో అన్ని సాక్ష్యాలను తాము సేకరించామని వరంగల్ పోలీసు కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ సైఫ్ ను అరెస్ట్ చేసినట్టు వెల్లడించారు. ఉద్దేశపూర్వకంగానే ప్రీతిని సైఫ్ వేధించినట్టు స్పష్టంగా కనిపిస్తోందని పోలీసు కమిషనర్ వెల్లడించారు. వాట్సప్ గ్రూప్స్‌లో




అందుకు సంబంధించిన రుజువులు కనిపించాయని తెలిపారు. దీనికి సంబంధించిన డేటాను తాము రీట్రీవ్ చేశామని పోలీసు కమిషనర్ వివరించారు.

ఈ కేసును ర్యాగింగ్ చట్టం కింద చేపడుతున్నామని కమిషనర్ తెలిపారు. వాట్సాప్ గ్రూప్‌లోనూ హేళన చేయడం కూడా ర్యాగింగ్ కిందకు వస్తుందని అన్నారు. ప్రీతిని సైఫ్ వేధించిన సంఘటనలు రెండు మూడు జరిగినట్టు గుర్తించామని తెలిపారు. ప్రీతిపై పెత్తనం చలాయించేందుకు సైఫ్ ప్రయత్నించినట్టు కనిపించిందని అన్నారు.

ఆత్మహత్యకు యత్నించిన డాక్టర్ ప్రీతి తెలివైన అమ్మాయని, ధైర్యవంతురాలనే విషయం ఆమె చాట్స్ ద్వారా అర్థమైందని వరంగల్ పోలీసు కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు.

## తెలంగాణ ఎంసెట్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్ ఫిబ్రవరి 24 ప్రజా పాలన ప్రతినిధి :: ఫిబ్రవరి 28న నోటిఫికేషన్ విడుదల కానుంది. మార్చి 3 నుండి ఆన్‌లైన్ అప్లికేషన్స్ స్వీకరణ ఉంటుంది. ఆన్‌లైన్ అప్లికేషన్ స్వీకరణకి చివరి తేదీ ఏప్రిల్ 10గా నిర్ణయించారు. ఏప్రిల్ 12 నుండి 14వ తేదీవరకు ఎడిట్ చేసుకునే అవకాశం ఉంది. 250 రూపాయల లేట్ ఫీజుతో ఏప్రిల్ 15 వరకు అప్లై చేసుకోవచ్చు. 500 రూపాయల లేటు ఫీజుతో ఏప్రిల్

TS EAMCET

20 వరకు అప్లై చేసుకోవచ్చు. 2500 లేటు ఫీజు ఏప్రిల్ 25 వరకు అప్లై చేసుకోవచ్చు. 5000 రూపాయల లేటు ఫీజుతో మే 2 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 30 నుండి ఆన్‌లైన్‌లో ఎంసెట్ హాల్ టికెట్స్ అందుబాటులో ఉండనున్నాయి. మే 7,8, 9 తేదీల్లో ఇంజనీరింగ్ పరీక్షలు జరగనున్నాయి. మే 10, 11న అగ్రికల్చర్ అండ్ మెడికల్ పరీక్ష జరగనుంది.

ఉదయం 9 నుండి 12 వరకు మొదటి సెషన్ పరీక్ష, మధ్యాహ్నం 3 నుండి 6 వరకు రెండవ సెషన్ పరీక్ష పరీక్ష ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఎంసెట్ ఫీజు 500 రూపాయలుగా నిర్ణయించారు. ఇతర విద్యార్థులకు ఎంసెట్ ఫీజు 900 రూపాయలుగా ఫిక్స్ చేశారు.

పీజీఈసెట్? నోటిఫికేషన్? విడుదల

ఫిబ్రవరి నెల 28న పీజీఈసెట్? నోటిఫికేషన్? విడుదల కానుంది. మార్చి 3 నుంచి ఏప్రిల్? 30 వరకు పీజీఈసెట్?కు అప్లికేషన్స్ స్వీకరించనున్నారు. లేటు ఫీజుతో మే 24 వరకు పీజీఈసెట్? దరఖాస్తుల ఆహ్వానిస్తారు.

## అయ్యో రైతన్న !

## 10 కిలోల ఉల్లికి వచ్చింది రూ. 2 చెక్

షోలాపూర్:ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులకు సరైన న్యాయం ఎక్కడా జరగడం లేదు. వ్యాపారుల దౌర్జన్యానికి రైతులు మోసపోతూనే ఉన్నారు. 512 కిలోల ఉల్లి విక్రయించిన ఓ రైతుకు చివరికి రూ.2 లే మిగిలింది. దీన్ని బట్టి రైతులు ఎలాంటి దీనస్థితిలో బతుకుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ ఘటన మహారాష్ట్రలో చోటుచేసుకుంది.

షోలాపూర్ జిల్లాలోని రాజేంద్ర చవాన్ అనే రైతు ఫిబ్రవరి 17న తాను పండించిన ఉల్లిపాయలను బస్తాల్లో వేసి 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న షోలాపూర్ మార్కెట్?కు తీసుకెళ్లాడు. అతడు తీసుకువెళ్లిన ఆ ఉల్లి బస్తాలను తూకం వేయగా రూ.512 కిలోలు వచ్చింది. అయితే ఉల్లిపాయల ధరలు పడిపోవడంతో.. అతడు తీసుకెళ్లిన ఉల్లిపాయలను కిలో రూపాయి చొప్పున కొనుగోలు చేస్తామని వ్యాపారులు తెలిపారు. దీంతో చవాన్ తీసుకెళ్లిన ఉల్లిపాయలకు రూ.512లు చెల్లించారు. అందులో రవాణా, కూలీల ఖర్చు, తూకం



ఛార్జ్ అన్నీ కలిపి రూ.503.51 అయింది. అన్నీ పోగా చివరికి 2 రూపాయల 49 పైసలు మిగిలింది. దాన్ని కూడా రౌండ్ ఫిగర్ చేసి రూ.2లకు ఆ రైతుకు మార్కెట్ యార్డు వ్యాపారులు చెక్ ఇచ్చారు. చవాన్ కు ఇచ్చిన రసీదు, చెక్ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఘటనపై నెటిజెన్లు మండిపడుతున్నారు. బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

మాస్టర్ కీ టీవీ ఛానల్

ప్రస్తుతము తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ చానల్స్ అన్నీ మూడు పొలిటికల్ పార్టీలకు, మూడు కులాలకు పరిమితమై ఉన్నాయి. వారు వారి పార్టీలకు, కులాలకు అనుకూలమైన వార్తలను మాత్రమే ప్రసారం చేస్తున్నారు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ఛానల్ ద్వారా ప్రసారం చేసే ఉద్దేశంతో ఒక కొత్త స్కీమ్ ని ప్రవేశపెట్టాము.

టీవీ ఛానల్లో మీ వార్తలు రావాలనుకుంటున్నారా...

TS & AP రాష్ట్రాలలో ఉన్న ఉద్యోగస్తులు, ఉద్యోగ సంఘాలు, కుల సంఘాలు, వివిధ పార్టీలకు చెందిన కార్పొరేటర్లు, ప్రెసిడెంట్లు, ఎం.పి.టీసీలు, జడ్పీటీసీలు, సోషల్ లీడర్స్, NGOs కు సంబంధించిన వ్యక్తులు / సంస్థల యొక్క వార్తలు, అభిప్రాయాలు, సమస్యలు చానల్ ద్వారా 100% ప్రసారం చేయబడును.

*లైవ్ డిస్కషన్ లో పాల్గొనే అవకాశం ఇవ్వబడును.*

*ప్రసారం చేసిన తర్వాత యూట్యూబ్ లింకు కూడా ఇవ్వబోతున్నాము.*

*వార్తలు పంపటానికి ఒక ప్రత్యేక టెలిగ్రామ్ నెంబర్ ని కూడా ఇస్తాము.*

వివరాలకు సంప్రదించండి.

Contact Numbers:

1. T.Aruna Kumari Shares Executive 91549 58315
2. G.Vasundhara Accounts 91549 58314
3. G.Srinivasrao Ap Incharge 94415 03772
4. Sri Buran Prabhakar, TS Incharge 93479 70131
5. S.Venkateshwarlu, Executive.TS reporters 90521 16405

## ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన జాతీయ గిరిజన విద్యార్థుల రౌండ్ టేబుల్ సమావేశం

హైదరాబాద్ ఫిబ్రవరి 24 ప్రజా పాలన ప్రతినిధి ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన జాతీయ గిరిజన విద్యార్థుల రౌండ్ టేబుల్ సమావేశంలో పులే అంబేద్కర్ రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ యాదవ్ మరియు రాజకీయ ప్రత్యామ్నాయం T.S, అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్రంలో సెయింట్ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు . వీలైనంత త్వరగా ట్రైబల్



యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గాలి వినోద్, ప్రొఫెసర్ కోదండరామ్, మీడియా శ్రీను ప్రెసిడెంట్ ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ, పలువురు ప్రముఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత కలెక్టరేట్ల ద్వారా ప్రజలకు ఒకే చోట ప్రభుత్వ సేవలు లభ్యం

### ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్

మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 24, ప్రజాపాలన : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ల ద్వారా ప్రజలకు ఒకే చోట ప్రభుత్వ సేవలు అందించడం జరుగుతుందని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో నిర్మితమవుతున్న సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, శాసన మండలి



సభ్యులు విఠల్, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావు, దుర్గం చిన్నయ్యలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి మార్చి 15వ తేదీ లోపు ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్లో సుమారు 53 వేల 428 చదరపు అడుగుల స్థలంలో భవన నిర్మాణం జరుగుతుందని, మొదటి అంతస్తులో సుమారు 50 వేల చదరపు అడుగుల నిర్మాణం జరుగుతుందని, మిగిలిన ఉన్న విద్యుత్, ఫర్నీచర్, పైపైన్ ఇతరత్రా పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గుత్తేదారులు నిర్మాణ పనులలో అవసరమైతే కూలీల సంఖ్యను పెంచి నిర్ధేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వంలో మంచిర్యాల జిల్లాగా ఏర్పాటు అయిన తరువాత అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని తెలిపారు. దేశంలో తలసరి ఆదాయంలో ప్రథమ స్థానం, పంటల దిగుబడిలో ద్వితీయ స్థానం, విద్యుత్ వినియోగంలో మొదటి స్థానాలలో, ఐ.టి. ఎగుమతులలో మొదటి స్థానాలలో ఉన్నామని, జాతీయ స్థాయిలో గ్రామాలకు అందించిన 20 అవార్డులలో 19 అవార్డులు రాష్ట్రానికి రావడం గర్వంగా ఉందని తెలిపారు. జిల్లా అభివృద్ధిలో అధికార యంత్రాంగం పనితీరు అభినందనీయమని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన వారికి అందించడంలో విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్లు-భవనాల శాఖ అధికారులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ వాహిని నూతన కార్యవర్గం ఎన్నిక

ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 24 (ప్రజాపాలన, ప్రతినిది) : ఆసిఫాబాద్ జిల్లా హిందూ వాహిని పట్టణ నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు యోగాచార్య, జిల్లా ఉపాధ్యక్షుడు సైదం నాగరాజు ల ఆధ్వర్యంలో శు



క్రవారం జిల్లా కేంద్రంలో ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడిగా దుడిసే వినోద్, ప్రధాన కార్యదర్శిగా బొట్టు పెళ్లి సాయి కృష్ణ, ఉపాధ్యాక్షుడిగా గురుమూర్తి, రవి, కార్యదర్శులుగా పవన్ కళ్యాణ్, తరుణ్, జాయింట్ సెక్రేటరిలుగా సాయి చరణ్, నరేష్, కార్యదర్శిగా చీల నితీష్, లను ఎన్నుకోవడం జరిగిందన్నారు.

# నిర్దేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 24, ప్రజాపాలన : ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల నిర్దేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. శుక్రవారం పురపాలక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అటవీ, గ్రామీణాభివృద్ధి, వైద్య-ఆరోగ్యశాఖ, వ్యవసాయ, ఉద్యానవన, మున్సిపల్ కమీషనర్లు, హౌజింగ్ శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో కంటి వెలుగు, నివాస స్థలాలు ప్రొఫార్మా-1, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల ఇండ్లు, జి.ఓ. నం.58, 59, 76, 118 అమలు, పోడు భూములు, అయిల్ పామ్, సమీకృత కలెక్టరేట్ల నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సరైన పట్టాలు లేకుండా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు, ఆబాది, గ్రామకంఠం, శిఖం, వర్ఫ్, దేవాదాయ భూముల వివరాలను ప్రొఫార్మా-1 ప్రకారం సేకరించడం జరిగిందని, ఈ క్రమంలో సదరు భూముల క్రమబద్ధీకరణ చేసేందుకు గల అవకాశం, ప్రాతిపదిక, అనుసరించాల్సిన విధానంపై నివేదిక రూపొందించాలని, జి.ఓ. నం. 58, 59 ప్రకారం ప్రభుత్వ భూములు, గ్రామ కంఠం, ఆబాది మొదలగు కారణాల వల్ల హోల్డ్లో ఉంచి దరఖాస్తులను పునఃపరిశీలించాలని తెలిపారు. , ప్రొఫార్మా-1 ప్రకారం సేకరించిన సమాచారం. సదరు దరఖాస్తులను సరిచూసి పూర్తి స్థాయి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల కంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు 2వ విడత కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలో జి.హెచ్.ఎం.సి. మినహాయించి పట్టణాలలో నిర్మాణం పూర్తి కాబడిన రెండు పడక గదుల ఇండ్ల పంపిణీ ప్రక్రియలో 21 వేల 787 లబ్ధిదారులను ఎంపిక చేయవలసి ఉందని, ఈ దిశగా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకొని త్వరితగతిన లబ్దిదారులను ఎంపిక చేసి వివరాలను 10 రోజులలోగా ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు.

జిల్లాలో ఆమోదించిన పోడు పట్టా వివరాలను ఒకసారి సరి చూసుకొని పట్టా పాస్ పుస్తకాలు ముద్రణ చేయాలని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు క్రింద నిర్ధేశించిన లక్ష్యాలను మార్చిలోగా పూర్తి చేయాలని, జిల్లాలో ఎంపిక చేసిన భూములలో వెంటనే ఆయిల్ పామ్ మొక్కలు నాటాలని, సంబంధిత భూముల డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, తెలంగాణకు హరితహారం క్రింద వచ్చే సీజన్లో లో నాటేందుకు అవసరమైన మొక్కలను నర్సరీలో సిద్ధం చేసేలా కార్యచరణ రూపొందించాలని తెలిపారు

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 40 శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పోడుభూముల పట్టాల ప్రక్రియలో నియమించిన ఎఫ్.ఆర్.సి. కమిటీ సమన్వయంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రక్రియ కొనసాగిస్తున్నామని, రెండు పడక గదుల ఇంద్ర పథకంలో భాగంగా జిల్లాలోని 3 నియోజకవర్గాల పరిధిలో పనులు పురోగతిలో ఉన్నాయని, అర్హులైన లబ్దిదారుల ఎంపికకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు మధుసూదన్ నాయక్, బి. రాహుల్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేశవపట్నం వాగు ఇసుక అక్రమ రవాణా

శంకరపట్నం ఫిబ్రవరి 24 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేంద్రంలోని కేశవపట్నం వాగులో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. పోలీస్ స్టేషన్ పక్కనుండే ఇసుకను తరలిస్తున్నప్పటికీ పోలీస్ అధికారులుగానీ, రెవెన్యూ అధికారులు గానీ వారిపై



చర్యలు తీసుకోకపోవడాన్ని అదనుగా భావించి ఉదయము, సాయంత్రం వేళల్లో ఇసుక అక్రమ రవాణాను కొనసాగిస్తున్నారు. వీరికి రాజకీయ అండదండలు ఉండడంతో వీరి అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా జరుగుతుంది, ఇప్పటికైనా అధికారులు స్పందించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వాగు పరివాహక రైతులు కోరుతున్నారు.

# సిద్ధార్థ హాస్పటల్ సీజ్

### - అనుమతులు లేకుండా లింగ నిర్ధారణ పరీక్షలు.
### - ఆస్పత్రిని సీజ్ చేసిన జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు.

చేవెళ్ల ఫిబ్రవరి 24 (ప్రజా పాలన):- రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణ కేంద్రంలో పోలీస్ స్టేషన్కు అతి సమీపంలో ఉన్న సిద్ధార్థ ఆసుపత్రిని వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారులు సీజ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా అమాయక గర్భిణీలకు స్త్రీ లకు మొబైల్ స్కానింగ్ చేసి అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని, సమాచారం మేరకు అనుమతి లేని లింగ నిర్ధారణ స్కానింగ్ చేస్తున్న హాస్పిటల్ ను శుక్రవారం రెక్కిపెట్టి పట్టుకున్నామని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటేశ్వర్లు అన్నారు.

డాక్టర్ హైమావతి శ్రీకాంత్ శుక్ల అమాయక గర్భిణీ స్త్రీల నుంచి ఒక్కొక్క పేషెంట్ వద్ద 900 నుంచి 1200 రూపాయలు వరకు డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. డబ్బులు వసూలు చేసిన పేషెంట్ట్లకు డబ్బులను తిరిగి ఇప్పించి, ఆస్పత్రిలో మౌలిక దుపాయాలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా




ఉన్నటువంటి ఆసుపత్రులకు పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజలను వెర్నెస్ కలిగించి ఆనుపత్రుల్లో వైద్యం చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక మౌలిక సదుపాయాలు ఇస్తుందన్నారు ప్రజలందరూ ఆరోగ్యవంతమైన ఆరోగ్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేసుకోవాలని అన్నారు. అనుమతులు లేని ప్రవేటు ఆసుపత్రుల్లో చూయించుకుని ప్రాణాల పైకి తెచ్చుకోదని సూచించారు.

అనుమతుల్లేని ఆసుపత్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్వో దామోదర్ డి ఎం ఓ రాకేష్ సిహెచ్ఓ గోపాల్ రెడ్డి రాఘవేందర్ జిల్లా అధికార శాఖ ఆరోగ్య బృందం తదితరులు పాల్గొన్నారు

## భృంగి ఇంటర్నేషనల్ స్కూల్లో మానవత్వం మరిచిన కీచక టీచర్

వికారాబాద్ బ్యూరో 24 ఫిబ్రవరి ప్రజాపాలన : వికారాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయానికి కూత వేటు దూరంలో భృంగి ఇంటర్నేషనల్ స్కూల్ ఉంది. శైలజ అనే ఒక టీచర్ విద్యార్థులపై విచక్షణ రహితంగా మానవత్వం లేకుండా, క్రూరంగా, తీవ్రంగా కొట్టిన సంఘటన శుక్రవారం భృంగి ఇంటర్నేషనల్ స్కూల్ లో జరిగింది. నాలుగవ తరగతి చదువుతున్న కారుణ్య, ప్రియాహనీ అనే ఇద్దరు విద్యార్థులపై టీచర్ కీచకంగా వ్యవహరించింది. చిన్న పిల్లలు అని చూడకుండా పోలీసులు నేరం చేసిన నిందితుడి నుండి నిజం రాబట్టేందుకు థర్డ్ డిగ్రీ ఎలా ప్రయోగిస్తారో ఆ విధంగా ఈ కీచక టీచర్ ఇద్దరు విద్యార్థులను తీవ్రంగా కొట్టింది. విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. విద్యార్థుల తల్లిదండ్రులు తీన్మార్ మల్లన్న టీంను సంప్రదించి విషయం



తెలుపారు. స్కూల్ విద్యార్థులతో మాట్లాడి 4వ తరగతి విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి శైలజ టీచర్ ఎందుకు కొట్టిందని ఆరా తీశారు. గతంలో ఇలా కొట్టిందా అని ఆరా తీయగా విద్యార్థులు, నిర్ఘాంత పోయే సమాధానం చెప్పడంతో తీన్మార్ మల్లన్న జిల్లా అధ్యక్షులు ఘణపురం శ్రీనివాన్ స్కూల్ డైరెక్టర్ కుమారస్వామి పై ఫైర్ అయ్యారు. 20 మంది విద్యార్థులను విచక్షణ రహితంగా కొడుతున్న, శైలజ అనే కిచక ఉపాధ్యాయురాలిని విద్యార్థులను నిత్యం ఏదో ఒక కారణంతో కొట్టడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రక్తం వచ్చేలా కొడుతుందని 20 మంది విద్యార్థులు తీన్మార్ మల్లన్న టీం కు తెలిపారు. గతంలో కూడా చాలాసార్లు ఇలా జరిగినా కూడా ఆ కీచక టీచర్ పైన చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వికారాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారికి ఫోన్ చేసి మాట్లాడి స్కూల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాతపూర్వకంగా లెటర్ కూడా డిఈఓ ఆఫీస్ లో ఈ ఘటనకు బాధ్యులైన టీచర్ పైన స్కూల్ విద్యాశాఖ మేనేజ్మెంట్ పైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. అనంతరం వికారాబాద్ టౌన్ పోలీసులకు తీన్మార్ మల్లన్న తరఫున వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఘటనకు బాధ్యులైన ఉపాధ్యాయురాలు శైలజ పై భృంగి స్కూల్ యాజమాన్యంపై డైరెక్టర్ కుమారస్వామి పై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు గణపురం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్, ప్రగతిశీల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గీతా మహేందర్, ఆనంద్ సంతోష్, జావిద్ తదితరులు పాల్గొన్నారు

## రాధయ్య విగ్రహావిష్కరణలో పాల్గొన్న కూచిపూడి..

తల్లాడ, ఫిబ్రవరి 24 (ప్రజా పాలన న్యూస్): కల్లూరు మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గొర్రెపాటి రాధయ్య ప్రథమ వర్ధంతిని శుక్రవారం ఆ గ్రామంలో నిర్వహించారు. ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు హాజరై ఆయన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు



అర్పించారు. అనంతరం కూచిపూడి మాట్లాడుతూ రాధయ్య పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డారని గుర్తు చేశారు. ఆయన సేవలను స్మరిస్తూ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు తాళ్లూరి అప్పారావు, బానోతు చిట్టిబాబు, సరికొండ శ్రీనివాసరాజు, కొమ్మినేని నరసింహారావు, పోట్రు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానము యాగశాల ప్రారంభోత్సవంలో సతీ సమేతంగా... పాల్గొన కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేదీ 24ప్రజాపాలన ప్రతినిధిహయత్ నగర్ డివిజన్లోని హై కోర్ట్ కాలనీ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానము యాగశాల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి సతీ సమేతంగా... పాల్గొన్నారు. అనంతరం అర్చకులు వారిని పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేకమైన పూజలు



నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చరిత్రకు నిలువెత్తు సాక్షాలు ఆలయాలని, లోక కళ్యాణం కోసం యాగాలు యజ్ఞాలు అని అయన అన్నారు. ఆలయాల చరిత్ర భవిష్యత్ తరాలకు అందించాలని. ఆలయ అభివృద్ధికీ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు . అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కార్పోరేటర్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాజపా డివిజన్ కార్యదర్శి గోవింద చారి నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ గారు, ఆలయ ఫౌండర్ %డ% చైర్మన్ శ్రీనివాస్ , ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు గారు, కార్యదర్శి నాగరాజు , మరియు ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణమూర్తి , ప్రసాద్ రావు , మురళీకృష్ణ , సింహా రెడ్డి , రంగారావు, మోహన్ రెడ్డి , సూర్య ప్రకాష్ , ఏ వి ఆర్ రెడ్డి , చంద్రశేఖర్ , ఉమామహేశ్వర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే ఎస్సీ మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ , యువనేత బీపీ నాయక్

బోనకల్, ఫిబ్రవరి 24 ప్రజా పాలన ప్రతినిధి: బిజెపికి రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణ, తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ఎస్టి మోర్చా రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, వైరా అసెంబ్లీ నాయకులు బి పి



నాయక్ అన్నారు. మండలంలోని గోవిందాపురం (ఎల్) గ్రామంలో గురువారం నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ వైఫల్యాలను ఎండగట్టిన ప్రభుత్వం బిజెపి అని, ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ద్వారా భారతీయ జనతా పార్టీ ప్రజలకు మరింత చేరువైందని. ప్రతి చోట ప్రజలందరూ ప్రేమాభిమానాలు పార్టీకి పంచుతూ భారీ మద్దతును తెలియజేస్తున్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ తప్పక భారతీయ జనతా పార్టీ రాబోతుందని డబుల్ ఇంజన్ సర్కార్ తో రామరాజ్య స్థాపన ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు బిజెపి మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు, నాయకులు తాళ్లూరు సురేష్, జంపాల రవి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మానవతారాయ్..

కల్లూరు, ఫిబ్రవరి 24 (ప్రజాపాలన న్యూస్): కల్లూరు రెండు పడకల ఇళ్ళు కేటాయింపులో జరిగిన అక్రమాలపై విచారణ వేగవంతంగా జరపాలని అదేవిధంగా రెండు పడకల ఇళ్ళు నిర్మించిన ప్రక్కనే ఉన్న 30కుంటల ఎన్.ఎస్.పి ప్రభుత్వ స్థలంను ఎమ్మెల్యే సండ్ర అనుచరుల కబ్జా నుండి స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు,



విలేకరుల కు పంచాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ ఖమ్మం కలెక్టర్ వి.పి గౌతమ్ కి కల్లూరు ఆర్.డి.వో కార్యాలయం ముందు 3వరోజు రిలే నిరాహారదీక్షలు చేస్తున్న రెండు పడకల ఇళ్ళ బాదితులతో కలిసి వినతిపత్రం ఇచ్చి పిర్యాదు చేశారు. శుక్రవారం మద్యాహ్నం కలెక్టర్ గౌతమ్ కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్మాణం లో ఉన్న ఇండోర్ క్రీడా మైదానం పరిశీలనకి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న మానవతారాయ్ రిలే నిరాహారదీక్ష చేస్తున్న బాదితులను హుటాహుటిన కలెక్టర్ ఉన్న ఇండో క్రీడా మైదానానికి తీసుకు వచ్చి బాదితుల గోడు కలెక్టర్ గౌతమ్ కి వినిపించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ గౌతమ్ 30 కుంటల ఎన్.ఎస్.పి స్థలం కబ్జాపై విచారణ జరుపుతామన్నారు. రిలే నిహారదీక్ష చేస్తున్న నిరుపేద బాదితులకి ఇళ్ళ నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే 3లక్షల పథకాన్ని వర్తింప చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు ఎంపిటీసి దామాల రాజు, షేక్ జానీ పాషా, ఉమామహేశ్వరి, ఉమర్, రమాదేవి, కోటేశ్వరి ఉన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మంచి సేవలు అందించాలి: వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి

వికారాబాద్ బ్యూరో 24 ఫిబ్రవరి ప్రజాపాలన : ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు మంచి సేవలందించాలనే ఉద్దేశంతో అటెండెన్స్ యాప్ ను ప్రవేశపెట్టడం జరిగిందని, ఎవరిని ఇబ్బంది పెట్టే ఉద్దేశ్యం కాదని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా అధికారులతో అటెండెన్స్ యాప్ అమలుపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులందరూ రెగ్యులర్ గా విధులు నిర్వహించి ప్రజలకు మంచి సేవలు అందిస్తే జిల్లాను టాప్ 5 లో ఉంచవచ్చన్నారు. ఉద్యోగులందరూ పద్ధతి మార్చుకొని సోమవారం నుండి వంద శాంతం అటెండెన్స్ యాప్ ను అమలు చేయాలన్నారు.

## చిరు వ్యాపారస్తులకు ప్రాంగణం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొండితోక లత జయకర్

మధిర ఫిబ్రవరి 25 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు చిరు వ్యాపారస్త ప్రాగణాన్ని చిరు వ్యాపారస్తుల అధ్యక్షుడు సభ్యులు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు వారి ఆధ్వర్యంలో వ్యాపార సభ్యులతో కలిసి చిరు వ్యాపారస్తులు ప్రాంగణం లో ముఖ్య అతిథి మున్సిపల్ చైర్మన్ మొండితోక లతా జయకర్ హాజరై చిరు వ్యాపారులకు జీవనోపాధి కల్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయకర్ ఆనందోత్సవాలతో ఘనంగా చైర్మన్ చిరు వ్యాపారుల్ను ప్రాంగణాన్ని ప్రారంభించిన చైర్మన్ వార్డు కౌన్సిలర్స్ మధిర మున్సిపాలిటీ లో రోడ్డు పక్కన ట్రాఫిక్కు అంతరాయం గా ఉన్న బడ్డీ కోట్లను తొలగించినకలెక్టర్ వారికి ప్రత్యామ్నాయంగా మున్సిపల్ ఆఫీస్ ప్రక్కన ఏర్పాటు చేసిన స్థలంలో సుమారు 60 షాపులు ఏర్పాటు





చేశారు మంత్రి పువ్వాడఅజయ్ కుమార్ ఎంపీ నామ నాగేశ్వరావు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆదేశాల మేరకు చిరు వ్యాపారులు షాప్ ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లతాజయకర్ వార్డు కౌన్సిలర్. జిల్లా కలెక్టర్ కు రెవెన్యూవారికి పోలీస్ శాఖ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ కు కృతజ్ఞతలు తెలిపిన చిరు వ్యాపారులు ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ చిరు వ్యాపారస్తులక్ను మాట్లాడుతూ మేము ఎప్పుడు అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తామని మీ చెప్పిన ప్రకారం వారికి శాశ్వత పరిష్కారం చేశామని వారు మాకు సహకరించారనివారికి ఎప్పుడు ఏ నిమిషం అవసరం వచ్చిన మేము వారి సహకరిస్తామన వారుతెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అప్పారావు కట్ట గాంధీ కొఠారిరాఘవ కపిలవాయి జగన్మోహన్రావు

మేనేజర్ ఏఈ నరేష్ రెడ్డి తిరుపతిరావు నాయక్ నాగేంద్ర మున్సివల్ సిబ్బంది చిరు వ్యాపారస్తులు సభ్యులు నెమలియ పుల్లయ్య వినయ్ జాన్ మస్తాన్ శీను మేర నూరి నారాయణ శ్రీనివాస్ లక్ష్మి రాధమ్మ పుణ్యవతి మంగ శ్రీనివాస్ గంగ ఆదిమూలం పుల్లారావు పాల్గొన్నారు.

## జిల్లాలో ఈ నెల 25 నుండి సదరం శిబిరాల నిర్వహణ

మండల ఎంపీడీవో అరుణ రాణి: జన్నారం, ఫిబ్రవరి 24, ప్రజాపాలన :జిల్లాలో మార్చ్ ఒకటవ వ తేదీ నుండి సదరం శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి ఆదేశాలే మేరకు మండలం ఎంపీడీవో ఒక ప్రకటన తెలిపారు. శుక్రవారం మండలంలోని దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని 29 గ్రామపంచాయతీలలో ఉండే దివ్యాంగులు ధృవీకరణ పత్రము పొందుటకు మీ-సేవలో స్లాట్ బుక్ చేసుకొని నిర్ణీత తేదీలలో జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో



సంప్రదించాలని, గతంలో పొందిన సదరం సర్టిఫికెట్ పరిమిత కాలము పూర్తి అయిన వారు పునఃరుద్దరణ కొరకు, నూతన సర్టిఫికెట్ పొందుటకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఒకటవ తేదీన శరీరక వికలంగులు అర్థో, మార్చ్ 9వ తేదీన మూగ, చెవుడు వారికి , మార్చి 24వ తేదీ కంటి చూపు వారికి, మార్చి 28వ తేదీ మానసిక వికలాంగులకు తేదీలలో శిబిరాలు ఉంటాయని, రోజుకు 50 మంది చొప్పున పరీక్షించడం జరుగుతుందని, కంటి చూపు సమస్య గల వారికి మార్చి 1వ తేదీ నుండి 28వ తేదీ వరకు తేదీలలో శిబిరం నిర్వహించడం జరుగుతుందని, రోజుకు 50 మంది చొప్పున పరీక్షించడం జరుగుతుందని తెలిపారు. మీ-సేవ నందు స్లాట్ బుక్ చేసుకున్న వారు నిర్ణీత తేదీలలో సదరం క్యాంపుకు హాజరై దివ్యాంగ ధృవీకరణ పత్రాన్ని పొందాలని, ఈ అవకాశాన్ని దివందులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.






## పిఆర్ టీ యు తో ఉపాధ్యాయుల పరిస్కారం -ఇంటింటా ప్రచార కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్

చేవెళ్ల ఫిబ్రవరి 24, (ప్రజాపాలన):-రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం లో ఇంటింటి ప్రచార కార్యక్రమం లో భాగంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కన్నయ్య గారి గోవర్ధన్ యాదవ్ గారు చేవెళ్ల మండల కేంద్రము లో ఉపాధ్యాయులను కలిసి పి ఆర్ టి యు టి ఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు . సమస్యల సాధనలో పి ఆర్ టి యు సంఘం ముందుంటుంది, సంఘం సాధించిన విజయాలు, సాధించాల్సిన విషయాలు తెలియజేశారు. పి ఆర్ టి యు





టి ఎస్ సంఘం బలపరిచిన అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపు లో భాగస్వాములు కావాలని కోరారు. ఉపాధ్యాయుల శ్రేయస్సే పి ఆర్ టి యు లక్ష్యం, ప్రాథమిక సభ్యుల క్షేమమే పి ఆర్ టి యు ధ్యేయం అని అన్నారు . ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల అధ్యక్షులు సత్యయ్య గౌడ్,. ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మొయినాబాద్ మండల అధ్యక్షులు బందయ్య, షాబాద్ మండల ప్రధాన కార్యదర్శి క్రిష్ణ, రాంచెందర్,నర్సింలు, రాంచెందర్, ఆనంద్,తిరుమలేశ్, శ్రీశైలం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**శనివారం 25, ఫిబ్రవరి 2023**

### రాష్ట్ర హక్కులు సాధించలేని రాజ్యాధికారమేల!

తొమ్మిది సంవత్సరాల క్రితం ఫిబ్రవరి 20, 2014న నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014 పార్లమెంటు ఆమోదం పొందడం కోసం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ప్రకటన చేశారు. కేంద్ర క్యాబినెట్ ఆమోదం అనంతరం ప్లానింగ్ కమిషన్‌కు పంపించారు. ఆ సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక తరగతిహోదా ఇవ్వడానికి సహేతుక కారణాలతో పార్లమెంటులో విస్పష్ట ప్రకటన చేశారు. నేడు అధికార పార్టీగా, నాడు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీజేపీ నాయకులతో సంప్రదింపుల అనంతరమే ఈ ప్రకటన చేస్తున్నానని కూడా మన్మోహన్ సింగ్ స్పష్టం చేశారు. రాజ్యసభలో ఆనాటి ప్రతిపక్ష నాయకులుగా అరుణ్ జైట్లీ, వెంకయ్యనాయుడు ఏపీకి ప్రత్యేక హోదాను స్వాగతిస్తూ ఐదు సంవత్సరాలు కాదు, పరిశ్రమలు ఏర్పాటు జరిగి, ఫలితాలు అందుబాటులోకి రావాలంటే పది సంవత్సరాల ప్రత్యేక హోదా ఉండాలని బలంగా వాదించారు. ఉమ్మడి రాష్ట్ర రాజధానిగా సర్వతోముఖాభివృద్ధి చెందిన హైదరాబాదు నగరాన్ని ఆంధ్రప్రదేశ్ కోల్పోతున్నందుకు పరిహారంగా ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకుగాను రాయలసీమ నాలుగు జిల్లాలు, ఉత్తరాంధ్ర మూడు జిల్లాలతో సహా మొత్తం 13 జిల్లాల ఏపీకి ప్రత్యేత తరగతి హోదాను ప్రకటిస్తున్నట్లు పార్లమెంటు సాక్షిగా నాడు ప్రధానమంత్రి చెప్పారు. తదుపరి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రత్యేక హోదా ముగిసిపోయిన అధ్యాయం అంటూ ఏపీ ప్రజలను మోసం చేసింది. ఫలితంగా నేడు ఏపీ రూ.9లక్షలకోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయింది. అభివృద్ధి మాట దేవుడెరుగు కనీసం సిబ్బందికి జీతాలు సైతం ఇవ్వలేని దయనీయ స్థితిలో ఉంది.ఏపీకి ప్రత్యేక హోదా అమలైవుంటే ముఖ్యమంత్రి తడవ తడవకు ఢిల్లీ వెళ్లి 'దేహీ' అని అడుక్కునే పరిస్థితి ఉండేది కాదు. ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలకు చట్టబద్ధంగా నిధుల కేటాయింపు జరుగుతుంది. కేంద్రీయ ప్రణాళికా వ్యయంలో 30శాతం ప్రత్యేక హోదా కలిగిన రాష్ట్రాలకే కేటాయిస్తారు. కేంద్రం రాష్ట్రాలకు అందించే ఆర్థిక సహాయంలో 10శాతం అప్పు 90శాతం గ్రాంటుగా అంటే ఉచితంగా అందుతాయి. అదే హోదా లేని రాష్ట్రాలకు గ్రాంట్‌గా కేవలం 30శాతమే వస్తుంది. కేంద్ర పథకాలు, విదేశీ రుణ ఆధారిత పథకాలకు ప్రత్యేక హోదా కలిగిన రాష్ట్రాలకు 90శాతం నిధులు గ్రాంటుగా లభిస్తాయి. ఇంకా 100శాతం ఎక్సైజ్ డ్యూటీ, ఆదాయం పన్ను, మూలధన సబ్సిడీ, పరిశ్రమలకు ముడిసరుకు, ఉత్పత్తుల రవాణాలో సబ్సిడీ, వడ్డీ రాయితీ, పంట బీమా రాయితీ, పాడి పరిశ్రమకు రాయితీలు, పరిశ్రమలలో పర్యావరణ పరిరక్షణకు వాడే పరికరాలకు 70శాతం సాయం, పారిశ్రామిక మౌలిక అవసరాలకు అనేక రాయితీలు ప్రత్యేక హోదా రాష్ట్రాలకు వర్తిస్తాయి. పోలవరం జాతీయ ప్రాజెక్టుగా మొత్తం కేంద్రమే పూర్తి చేసి ఇవ్వాలని విభజన చట్టంలో ఉంది. గ్రావిటీ ద్వారా నీళ్ళు పారే విధంగా ఆమోదించిన ఒరిజినల్ డీపీఆర్ ప్రకారం 45.72 మీటర్ల ఎత్తులో నిర్మాణం జరగడం ద్వారా 194టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో గ్రావిటీ ద్వారా కుడి, ఎడమ కాల్వల ద్వారా వెనుకబడిన ఉత్తరాంధ్ర, ప్రకాశం, రాయలసీమ తాగు సాగు నీటి అవసరాలను తీర్చగలదు. పునరావాస ఖర్చు తగ్గించుకోవటం కోసం ఎత్తును 41.72 మీటర్లకే పరిమితం చేసే విధంగా కేంద్రం ఒత్తిడి చేస్తోంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం తలఒగ్గితే డ్యాం నిర్మాణాన్ని బ్యారేజి స్థాయిలో ఒక రిజర్వాయరుగా కుదించి వేస్తే 320టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం 100టీఎంసీలకు పడిపోయి గ్రావిటీ ద్వారా నీరు అందదు. ఎడమ కాలువ ద్వారా విశాఖకు 34.4టీఎంసీల తాగునీరు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి 63.32 టీఎంసీలు, వెనుకబడిన జిల్లాల్లో 8లక్షల ఎకరాలకు నీరు అందదు. అలాగే తూర్పు గోదావరి జిల్లా మెట్ట ప్రాంతాల్లో వ్యవసాయానికి నీరు అందదు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో మిగులు జలాల ఆధారంగా నిర్మించబడుతున్న హంద్రీ నీవా, గాలేరు, నగరి, తెలుగు గంగ, వెలుగొండ ప్రాజెక్టులకు జలాలు అందవు. జాతీయ ప్రాజెక్టుగా పోలవరం లక్ష్యం దెబ్బతింటే విభజన చట్టానికి తూట్లు పొడిచి ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేయడమే అవుతుంది. నిధుల లేమితో 2020 నాటికి పూర్తి కావలసిన ప్రాజెక్టు నిర్మాణం ముందుకు సాగక ఆగిపోయింది. పూర్తి స్థాయి ఆశావహంగా మొదలైన అమరావతి రాజధాని నిర్మాణం తలా తోక లేని మూడు రాజధానుల ప్రకటనతో అర్ధాంతరంగా ఆగిపోయింది. విభజన చట్టం ప్రకారం రాజధానిని నిర్మించి ఇవ్వవలసిన కేంద్రం సరైన సమయంలో జోక్యం చేసుకొని ఉంటె ఈ పాటికి అమరావతి నిర్మాణం ఎంతో పురోగతి సాధించేది.ఏ రాష్ట్రమైనా ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే పరిశ్రమల ఏర్పాటుతోనే సాధ్యం. కేవలం రూ.5వేల కోట్ల వయబిలిటి గ్యాప్ ఫండ్ రాష్ట్రమే భరించాలంటూ రూ.32 వేల కోట్ల కాకినాడ పెట్రోలియం కాంప్లెక్స్‌ను మూలనపడేశారు. రూ.25 వేల కోట్ల భారీ కడప ఉక్కు కర్మాగారాన్ని మూడుసార్లు శంకుస్థాపన చేసి రూ.8వేల కోట్ల మినీ కర్మాగారంగా కుదించి వేశారు. దుగ్గరాజుపట్నం స్థానంలో రామాయపట్నంలో కేంద్రమే నిర్మించవలసిన మేజర్ పోర్టును మైనర్ పోర్టుగా కుదించి వేశారు. కెబికె తరహాలో రూ.24,350కోట్లు వెనుకబడిన 7 జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీగా రావాల్సి ఉంది. రెవిన్యూ లేటు రూ.16వేల కోట్లు బాకీ పడింది. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు న్యాయంగా విభజన చట్టంలో పేర్కొనబడిన రైల్వే జోన్ ఇప్పటికీ ఏర్పాటు చేయలేదు. 130ఏళ్ల అత్యంత లాభదాయక వాల్తేర్ రైల్వే డివిజన్ రద్దు చేసి విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు చేయటం రాష్ట్రానికి, భారతీయ రైల్వేలకు నష్టదాయకం. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ క్రీడను అవకాశంగా చేసుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విభజన చట్టాన్నీ, విభజన హామీలనూ అమలు చేయవలసిన బాధ్యతను విస్మరించింది. పార్లమెంటులోని ప్రతిపక్షాలు సైతం తొమ్మిదేళ్లుగా ఏపీని విస్మరించాయి. రాష్ట్రంలో రాజ్యాధికారం వెలగబెడుతున్న నాయకులు కోర్టు కేసులు, నైతిక దౌర్బల్యాలతో కేంద్రాన్ని నిలదీయలేని అశక్తతలో ఉండిపోయారు. వీరిని నమ్మి సాధించగలిగేది ఏదీ లేదు. మేధావులు, ప్రజాసంఘాలు, రాష్ట్ర రాజకీయ పార్టీలు సంఘటితమై ప్రజా ఉద్యమాల నిర్మాణం ద్వారా కేంద్రం మెడలు వంచి విభజన హామీలు సాధించి తీరాలి. ప్రతి ఆంధ్రుడూ కదిలి కేంద్ర ప్రభుత్వాన్ని కదిలించి పార్లమెంట్ విభజన హామీలు సాధించిననాడే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పునర్వైభవం.

# 'మోదానీ' సినిమాలో ఒక రైల్వే పోర్టర్ సంచలనం!



లాహిరి లాహిరి లాహిరిలో...ఓహో జగమే ఊగెనుగా ఊగెనుగా... అంటూ సాగిపోతున్న నరేంద్ర మోడీ నౌకకు నెల రోజుల్లో మూడు కుదుపులు. అదానీకి నాలుగు. అదానీ మాయలోకం సినిమా విడుదలై త్వరలో వజ్రోత్సవం జరుపుకోనుంది. కంపెనీల వాటాల ధరలనే కాదు, వికీపీడియా సమాచారాన్ని కూడా స్వంత మనుషులతో అనుకూలంగా మలుచుకున్నట్లు తాజాగా తేలింది. వికీపీడియా నడిపే సైన్ పోస్ట్ అనే పత్రిక అదానీ కిరాయి రాతగాళ్ల బండారాన్ని ఫిబ్రవరి 20వ తేదీన వెల్లడించింది. అనూహ్యమైన ఈ పరిణామాలు ప్రధాని నరేంద్రమోడీ, బిజెపిని ఇరకాటంలోకి నెట్టాయి. అర్థంగాని అంశం ఏమంటే మొదటి మూడింటిని తప్పుడు ప్రచారం, ఆధారం లేని, పథకం ప్రకారం దేశం మీద, ప్రజాస్వామ్యం మీద దాడిగా, నరేంద్ర మోడీ సర్కార్‌ను దెబ్బతీసేవిగా చిత్రిన్తూ పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. వికీపీడియా వెల్లడించిన అక్రమంతో తమకు సంబంధం లేదని తప్పించుకుంటారో ఏం చేస్తారో చూడాలి. వికీపీడియాలో అదానీ కంపెనీలు, కుటుంబానికి చెందిన వివరాలను దొంగ పేర్లతో అదానీ కంపెనీ సిబ్బంది, కిరాయి సంపాదకులు అదానీకి అనుకూలంగా పోస్టులను దిద్దినట్లు తేలింది. సోషల్ మీడియాలో ఇలాంటి ఖాతాలను కోకొల్లలుగా తెరిచి కొందరు నరేంద్ర మోడీ గొప్పతనాన్ని పొగిడితే మరికొందరు ఇతర పార్టీల నేతల మీద తప్పుడు ప్రచారాలకు దిగుతున్న సంగతి తెలిసిందే.గుజరాత్ మారణకాండ మీద బిబిసి నిర్మించిన రెండు భాగాల డాక్యుమెంటరీ వివాదం ఇంకా సద్దుమణగలేదు. అదానీ కంపెనీ అక్రమాలంటూ హిండెన్‌బర్గ్ వెల్లడించిన నివేదిక, దానిమీద తలెత్తిన ప్రశ్నలకు విదేశీ మదుపుదార్లకు, స్వంత పార్లమెంటుకు నరేంద్రమోడీ సమాధానం చెప్పాలంటూ ప్రపంచ మదుపుదారు జార్జి సోరస్ ఒక అంతర్జాతీయ వేదిక మీద చేసిన వ్యాఖ్య సంచలనం కలిగించింది. ఆ సభలో ప్రపంచదేశాల ప్రతినిధులందరూ ఉన్నారు. చిత్రం ఏమంటే బిబిసి డాక్యుమెంటరీ గురించి స్పందించాల్సిందేమీ లేదని విదేశాంగశాఖ ప్రతినిధి చెప్పారు. సామాజిక మాధ్యమంలో వాటిని చూడకుండా లింకుల మీద నిషేధం విధించి తొలగించారు. హిండెన్‌బర్గ్ మీద అసలు నోరెత్తటానికే సిద్ధపడలేదు. జార్జి సోరస్ ప్రకటన మీద మాత్రం అసలు ఎవడీ సోరస్, ఈ ముసలోడికి అంత ధైర్యం ఎక్కడి నుంచి వచ్చింది, సమాధానం చెప్పాలని నరేంద్రమోడీనే అడుగుతాడా అన్నట్లుగా బిజెపి మంత్రులు, నేతలు స్పందిస్తున్నారు. జనవరి 25 నుంచి అదానీ కంపెనీల వాటాల విలువ పడిపోతూనే ఉంది. అధిక ధరల్లో వాటాలు కొనుగోలు చేసిన వారు ఎంత సొమ్ము పోగొట్టుకున్నారు అన్నది ఇంకా స్పష్టంగా చెప్పలేము. ఇది రాసినపుడు ఆ మొత్తం రూ. 11 లక్షల కోట్లని వార్త. మొత్తంగా చూసిన కంపెనీల వాటాల విలువ నగానికి నగం పతనమైంది. దీంతో కంపెనీల మార్కెట్ విలువ 120 బిలియన్ డాలర్ల వరకు పతనమైనట్లు ఇండియా టుడే ఫిబ్రవరి 20న తెలిపింది. ఒక్కో సంస్థ ఒక్కో పద్ధతిలో ఈ అంకెలను చెబుతున్నా యి. గతంలో గరిష్ట విలువ 147 బి.డాల ర్లు కాగా ఇప్పుడు 47.9 బి.డాలర్లకు తగ్గినట్లు ఫోర్బ్స్ చెప్పగా 49.1 బి.డాలర్లని బ్లూమ్ బెర్గ్ పేర్కొన్నది. జనవరి 20న అదానీ టోటల్ గ్యాస్ కంపెనీ వాటా ధర రూ. 3,618 ఉండగా నెల తరువాత రూ. 922కు తగ్గింది. ఐరోపా లోని మ్యూనిచ్ నగరంలో జరిగిన సమావేశంలో జార్జి సోరస్ మాట్లాడుతూ అదానీపై తలెత్తిన ప్రశ్నలకు మోడీ సమాధానం చెప్పాలని అన్నాడు. నలభై రెండు నిమిషాల పాటు చేసిన ప్రసంగంలో అదానీ–మోడీ బంధంతో పాటు ఇతర అనేక అంశాలను ప్రస్తావించాడు. "మోడీ, వాణిజ్య దిగ్గజం అదానీ సన్నిహితులు. వారి విధి విడదీయలేనిది. వాటాలను తిమ్మిని బమ్మిని చేసినట్లు అదానీ మీద ఆరోపణలు రావటంతో అవి పేకమేడల్లా కుప్పకూలాయి. మోడీ దీని మీద మౌనంగా ఉన్నారు. కానీ ఆయన విదేశీ మదుపుదార్లకు, పార్లమెంటుకు సమాధానం చెప్పాలి. ఈ పరిణామంతో భారత కేంద్ర ప్రభుత్వం మీద నరేంద్ర మోడీకి ఉన్న గట్టి పట్టు గణనీయంగా బలహీనపడుతుంది. సంస్థాపరమైన సంస్కరణలకు ద్వారాలను తెరుస్తుంది. నేను అమాయకుడిని కావచ్చు, కానీ భారత్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరుగుతుందని భావిస్తున్నా" అన్నాడు. ప్రపంచ ఆధిపత్యం కోసం రెండు రకాల పాలనా వ్యవస్థలు పోటీ పడుతున్నాయి. గుట్టుగా ఉండే దేశాల కంటే బహిరంగమైనవి నైతికంగా ఉన్నతంగా ఉంటాయని వాటి మధ్య తేడాలను వివరిస్తూ భారత్ ఒక ఆసక్తి కలిగించే అంశమన్నాడు. అది ప్రజాస్వామికమే గాని దాని నేత నరేంద్రమోడీ ప్రజాస్వామికవాది కాదన్నాడు. భారత్ 'క్వాడ్' సభ్యురాలు, అదే సమయంలో రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకొని సొమ్ము చేసుకుంటున్నది అన్నాడు. ఈ మాటలు బిజెపి నేతలకు ఆగ్రహం తెప్పించాయి. కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ అగ్గి మీద గుగ్గిలం మాదిరి మండిపడ్డారు. ఇది నరేంద్ర మోడీ మీదనే కాదు భారత ప్రజాస్వామిక వ్యవస్థ మీద కూడా దాడి అంటూ దీన్ని అందరూ ఏక కంఠంతో ఖండించాలని అన్నారు. అదానీ లేదా అతని కంపెనీల గురించి దేశంలో గగ్గోలు ఏర్పడితే పార్లమెంటులో చేసిన ప్రసంగంలో నరేంద్ర మోడీ ఒక్కసారి కూడా ఆ ప్రస్తావన లేకుండా మాట్లాడిన సంగతి తెలిసిందే. అలాంటి నేత గురించి అందరూ కలసి ఖండించాలని చెప్పటానికి ఎవరికైనా నోరెలా వస్తుంది?. అదానీ కంపెనీల వాస్తవాల నిర్ధారణకు పార్లమెంటరీ కమిటీని మాత్రమే వేయాలని ప్రతిపక్షాలు కోరాయి. దానికి కూడా నోరు రాలేదు.భారత్‌తో సహా ప్రపంచంలోని ప్రజాస్వామిక వ్యవస్థలలో జోక్యం చేసుకొనేందుకు జార్జి సోరస్ ఒక బిలియన్ డాలర్లు పక్కన పెట్టాడని (మన కరెన్సీలో రూ.8,200 కోట్లు), మన దేశంలో తాను ఎంపిక చేసిన వారు ప్రభుత్వ నేతలుగా ఉండాలని కోరుకున్నట్లు స్మృతి ఇరానీ ఆరోపించారు. ఆమె చెప్పినట్లు ఆ మొత్తాన్ని ఒకవేళ ఇక్కడే ఖర్చు చేసినప్పటికీ కుప్పకూలేంత బలహీనంగా మోడీ సర్కార్ ఉన్నదా ? అంత మొత్తానికి బిజెపి ఎంపీలందరూ అమ్ముడుపోతారా ? కేంద్ర సమాచార, ప్రసార శాఖ సలహాదారు కాంచన్ గుప్తా దీని గురించి స్పందిస్తూ పాలకుల మార్పు కావాలని కోరుతున్న శక్తుల వెనుక ఉన్నదెవరో తేలిపోయిందన్నారు. వారికి జార్జి సోరస్ నడిపే ఓపెన్ సొసైటీ ఫౌండేషన్ నుంచి నిధులు అందచేస్తున్నట్లు ఆరోపించారు. భారత్‌కు అనేక మంది శత్రువులుండగా వారందరినీ సోరస్ నడిపిస్తున్నాడని ఆరోపించారు. భారత్‌లో ప్రజాస్వామ్యం బలంగా ఉందని, 2024 ఇంకా ఎంతో దూరం లేదని మరోసారి ఆశాభంగం చెందక తప్పదని అన్నారు. మోడీ గురించి సోరస్ చేసిన వ్యాఖ్యలపై మన విదేశాంగశాఖ మంత్రి ఎస్.జైశంకర్ స్పందిస్తూ ఒక ముసలోడు, ధనికుడు, మొండిమనిషి న్యూయార్క్‌లో కూర్చొని ప్రపంచమంతా ఇంకా తాను చెప్పినట్లు నడుస్తున్నదని అనుకుంటున్న మనిషి అన్నారు. అతని గురించి మరోవిధంగా చెప్పాలంటే ప్రమాదకారి కూడా అన్నారు. తాను అభిమానించిన వారు గెలిస్తే సోరస్ వంటి వారికి అది మంచిది. లేకపోతే ప్రజాస్వామ్యం లోపభూయిష్టమంటాడు అన్నారు. రైతుల ఆందోళన, సిఎఎ, ఎన్ఆర్‌సి లపై సాగిన ఆందోళనల వెనుక సోరస్ హస్తం ఉన్నట్లు బిజెపి ప్రచారం చేసిన సంగతి తెలిసిందే.తొంభై రెండు సంవత్సరాల జార్జి సోరస్ గురించి ఆరోపణలు కొత్తవేమీ కాదు, అవి నరేంద్రమోడీతో ప్రారంభం కాలేదు. ఎక్కడా ఏ దేశమూ అతని మీద ఉన్న ఆరోపణలను విచారించి రుజువు చేసి జైల్లో పెట్టలేదు. ఇప్పుడు బిజెపి నేతల ఆయాసపడటం తప్ప చేసేదేమీ లేదు. తాను నివశిస్తున్న అమెరికా అధినేతల గురించే బహిరంగంగా సవాలు చేశాడు. 2003 నవంబరు 11వ తేదీ వాషింగ్టన్ పోస్టు పత్రిక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన జీవిత కేంద్రీకరణ అధ్యక్షుడు జార్జి డబ్ల్యు బుష్‌ను పదవి నుంచి తొలగించటమని, అది తనకు జీవన్మరణ సమస్య అన్నారు. బుష్‌ను ఓడిస్తానని ఎవరైనా హామీ ఇస్తే తన దగ్గర ఉన్న సంపదనంతా ఇస్తానని కూడా చెప్పాడు. మరుసటి ఏడాది జరిగిన ఎన్నికల్లో బుష్ ఓటమి కోసం డెమోక్రటిక్ పార్టీకి సోరస్ వివిధ సంస్థల పేరుతో రెండున్నర కోట్ల డాలర్ల మేర విరాళం కూడా ఇచ్చాడు. పెద్ద ఎత్తున ప్రచారం కూడా చేశాడు. సంపాదించినదాన్లో వెనకేసిందానికన్నా దాన ధర్మాలకే ఎక్కువ ఇచ్చాడు. అతను కూడా షార్ట్ సెల్లింగ్ పద్ధతుల్లో లాభాలు గడించిన స్టాక్ మార్కెట్ జూదగాడే. ఆ జూదాన్ని చట్టపరంగానే అన్ని దేశాలూ అనుమతిస్తున్నాయి. హంగరీలో నాజీ మూకల దాడి నుంచి మారుపేర్లతో తప్పించుకున్న యూదు కుటుంబాలలో సోరస్‌ది ఒకటి. నాజీలతో చేతులు కలిపాడనే విమర్శలకు కూడా అతని మీద ఉన్నాయి. బుడాపెస్ట్‌లో 1930లో జన్మించిన సోరస్ రెండవ ప్రపంచ యుద్ధం తరువాత లండన్ చేరుకున్నాడు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో చదువు కొనేందుకు కొంతకాలం రైల్వే కూలీగా, కొంత కాలం హోటళ్లలో సర్వర్‌గా పని చేశాడు (నరేంద్ర మోడీ రైల్వే స్టేషన్లో టీ అమ్మినట్లు ప్రచారం చేశారు గానీ దానికి ఎక్కడా రుజువుల్లేవు.). 1956లో అమెరికా చేరుకొని అక్కడ సంపాదన ప్రారంభించాడు. అనేక దేశాల్లో అనేక మందికి గిట్టని పనులు చేసి ప్రమాకరమైన మనిషిగా పేరు తెచ్చుకున్నాడు. పచ్చి మితవాద శక్తులను కూడా భయపెట్టే మనిషి అని 2019లో బిబిసి వర్ణించింది. డోనాల్డ్ ట్రంప్ అంటే అసలు పడదు. ట్రంప్–మోడీ జిగినీ దోస్తులు కనుక జార్జి సోరస్ చేసిన విమర్శలు, ప్రశ్నలు సహజంగానే మోడీ భక్తగణాన్ని కూడా భయపెట్టి ఉండాలి. సోరస్ వివాదాస్పద నేపథ్యం కారణంగా నరేంద్ర మోడీ, అదానీ మీద అతని విమర్శలను కొట్టివేస్తే కుదరదు. వివిధ సంస్థల్లో పెట్టుబడులు పెట్టటం, అవి లాభాల బాటలో ఉన్నపుడు వాటినుంచి తప్పుకోవటం, షార్ట్ సెల్లింగ్ వంటి పనులకు సోరస్ పాల్పడతాడు. గతంలో లండన్ బ్యాంకు షేర్లు, అలాగే షార్ట్ సెల్లింగ్ చేసి వాటాల ధరలు పతనం కాగానే పెద్ద ఎత్తున కొని లబ్ధి పొందాడు. గొర్రెల గోత్రాలు కాపరులకు ఎరుక అన్నట్లు నడమంత్రంగా దూసుకు వచ్చిన కంపెనీల వెనుక ఏం జరిగేదీ అతనికి తెలిసినంతగా మరొకరికి తెలియదంటే అతిశయోక్తి కాదు. అనేక దేశాలు అతన్ని నిషేధించాయి. సోరస్‌కు అనేక ప్రభుత్వాల్లో కీలకమైన చోట్ల ఉప్పందించేవారు ఉన్నారు. 1992లో బ్రిటన్ ప్రభుత్వం పౌండ్ విలువను తగ్గించాలని తలపెట్టింది. దాన్ని పసిగట్టిన సోరస్ అప్పులు చేసి మరీ పెద్ద మొత్తంలో పౌండ్లను సేకరించి వాటిని మార్కెట్లో విక్రయించాడు. ఆ లావాదేవీల్లో వందకోట్ల డాలర్ల మేర లబ్ధి పొందాడు. తన కంపెనీలు అక్రమాలకు పాల్పడలేదనే ప్రచారం చేసేందుకు అదానీ ఒక అమెరికా కంపెనీని ఆశ్రయించినట్లు వార్తలు.దానికి ఉన్న విశ్వసనీయత ఏమిటి ? ఒక జాతీయ వాదిని, దేశభక్తుడిని అని చెప్పుకున్న పెద్దమనిషి విదేశీ కంపెనీల కోసం ఎందుకు ఆరాటపడుతున్నట్లు ? నెల రోజులు కావస్తున్నా రోజురోజుకూ అదానీ కంపెనీల వాటాల ధర పతనమవుతూనే వుంది తప్ప ఆగలేదు. అంతా బాగుంది అని చెప్పిన దానిని ఎవరూ నమ్మటం లేదు. ప్రస్తుతం ట్రెండింగ్‌గా ఉన్న మోదాని (మోడీ + అదానీ = మోదాని ) సినిమాలో జార్జి సోరస్ సంచలన ప్రవేశం. ఆ సినిమా చివరకు ఏమౌతుంది. అదానీ అక్రమాల చిట్టా రాజకీయంగా నరేంద్రమోడీ మెడకు చుట్టుకుంటుందా?

## మొసళ్ల రాజ్యం...

ఉన్న స్థానం నుండి ఇంకా
ఉన్నతికి చేరుకోవాలని
కొన్ని మండూకాల పోరాటం
వాటి కాళ్లులాగి కిందికి
దోసెయ్యాలని మరికొన్నింటి
ఎడతెగని ఆరాటం..

ఆశల అంబారీనెక్కి కలల సవారీనెక్కి
ఊరేగుతున్న వారు
ఉన్నఫళంగా బొక్క బోర్లాపడితే
పోరాట ఆరాటాల నడుమ
పోరుసల్పి సల్పి
అలిసిన అమాయక చక్రవర్తులు..

అడ్డదారినెక్కి గద్ద మీద
పడ్డ కొందరు ప్రబుద్ధులు
నా దారి రహదారి అనేవాడు
ఇంకా గమ్యం తెలీని
బాటసారియై మిగిలాడు..

ఎన్నికలతో ముడివడి
వాటితోనే మూడుముళ్లు పడ్డ
బదిలీల సంసారం కథ
ఎన్నికల నోటిఫికేషన్‌తో
కంచికి చేరింది..

ఐదేళ్లకోసారి వచ్చే జాతర కోసం
ఏర్పాటుచేసిన హంగామా
ఇక ముగిసింది
ఉపాధ్యాయ ప్రయోజనాల పర్వం
వేల యోజనాల దూరంలోనే
ఆగిపోయింది!
మొసళ్ళ రాజ్యంలో
గుంటనక్కల మంత్రాంగంలో
అన్ని కుట్రలు కుతంత్రాలే..
ఆశపడ్డ జీవితాలకు
నలుదిక్కులా నిరాశా నిస్పృహలే!

**– సర్ఫరాజ్ అన్వర్**

# అభివృద్ధి పనులకు మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యే సంజయ్ జడ్పీ చైర్పర్సన్ వసంత శంకుస్థాపన



సారంగాపూర్, ఫిబ్రవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండల్ కొనపూర్ గ్రామంలో 5 కోట్ల 65 లక్షలతో హైలెవల్ వంతెన బ్రిడ్జ్ నిర్మాణానికి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యే డా: సంజయ్ కుమార్ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత లైబ్రరీ చైర్మన్ డా: చంద్రశేఖర్ గౌడ్ భూమి పూజ చేశారు. అనంతరం 30 లక్షలతో మనఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన అభివృద్ధి పనులను మరియు 86 లక్షలతో శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి ఆలయంలో రాజగోపురం నిర్మాణానికి ఎమ్మెల్యే జెడ్పీ చైర్పర్సన్ లైబ్రరీ చైర్మన్ భూమి పూజ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొల జమునశ్రీనివాస్ జెడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్ సర్పంచుల ఫోరం గుర్రాల రాజేందర్ రెడ్డి పాక్స్ చైర్మెన్లు మల్లారెడ్డి ఏలేటి నరసింహారెడ్డి వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్ ఎంఈవో భీమయ్యా

సర్పంచులు ఆకుల జమున బొడ్డుపల్లి రాజన్న రమేష్

ఆలయ ట్రస్ట్ చైర్మెన్ పోరండ్ల శంకరయ్య ఈవో కాంతారెడ్డి ధర్మకర్తలు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ప్రకాష్ కాలనీలో పోచమ్మ తల్లి విగ్రహం ప్రతిష్టాపన



వికారాబాద్ బ్యూరో 24 ఫిబ్రవరి ప్రజాపాలన : సూర్య ప్రకాష్ కాలనీలో పోచమ్మ తల్లి విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమానికి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ దంపతులు శుక్రవారం హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకోవాలని సూచించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని స్పష్టం చేశారు. అనంతరం మణికంఠ నగర్ లో ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ట, ధ్వజస్తంభం ప్రతిష్ట పూజా కార్యక్రమాలలో పాల్గొన్నామని వివరించారు. చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ దంపతులు పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో కౌన్సిలర్ చందర్ నాయక్, ఇతర నాయకులు, భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్లెల్లో 5జి వైఫై సేవలు-ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్



శంకరపట్నం ఫిబ్రవరి 24 ప్రజాపాలన రిపోర్టర్ : శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామంలో శుక్రవారం జరిగిన దళిత బంధు యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దళితులు అన్ని విభాగాల్లో అభివృద్ధి చెందేందుకు తెలంగాణలో కేసీఆర్ ఒక వినూత్న ప్రయత్నంలో భాగంగానే ఈ దళిత బంధు కార్యక్రమాన్ని ఆయన మొదలుపెట్టారని, ఈ పథకం దళితులకు ఒక వరం లాంటిదని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటికే 18021 యూనిట్లు లబ్ధిదారులకు అందజేశారని మిగతా వారి కూడా విడుదలవారీగా ఈ పథకాన్ని వర్తింపజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే లబ్ధిదారులు యూనిట్ల ఎంపికలో కొన్ని ప్రత్యేకమైన వాటిని ఎన్నుకొని అభివృద్ధి చెందాలని అందరూ ఒకే వంతాలో పోకూడదని ఆయన అన్నారు అందులో భాగంగానే శుక్రవారం లింగాపూర్ లో ప్రారంభించిన యూనిట్ రాష్ట్రంలోనే మొట్టమొదటి ప్రత్యేకత కలిగిన ఇంటిగ్రేటెడ్ వైఫై, పరికరాల అమ్మకం కేంద్రాన్ని ఇక్కడ ప్రారంభించడం అభినందనీయమన్నాడు. అనంతరం ఫైబర్ గ్రిడ్ వైఫై సంస్థ ప్రతినిధి ఆశిష్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ముఖ్యంగా ప్రతి పల్లెలో 5జి, వైఫై సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు టెక్నో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతి పల్లెలో వారి సేవలు ప్రారంభించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరారెడ్డి, సంస్థ ప్రతినిధులు రవి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూంలో వజ్రాభరణాల ప్రదర్శన




మేడిపల్లి, ఫిబ్రవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రపంచంలో అతి పెద్ద జువెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ & డైమండ్స్ తమ హబ్సిగూడ షోరూంలో మైన్ డైమండ్స్ ప్రదర్శనతో పాటు షోరూంలో ప్రతేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులుగా వినియోగ దారులు, శ్రేయోభిలాషులు, మరియు మలబార్ గోల్డ్ & డైమండ్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు మరియు ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు. మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ హబ్సిగూడ షోరూంలో ఫిబ్రవరి 25, 2023 నుండి మార్చి 06 వరకు, 2023 ఈ డైమండ్ షో కొనసాగుతుంది అని షోరూం హెడ్ అహ్మద్ సోఫీ తెలిపారు. మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 10 నాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటపుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడి పై శూన్య తగ్గింపు. నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మారుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిరహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బై బ్యాక్ గ్యారెంటీ, తనిఖీ చేయడానికి కారైట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.

మలబార్ గోల్డ్ & డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమకమైన జువెలరీ బ్రాండ్, మలబార్ గ్రూప్ కి సంబందించిన మూలమైన సంస్థ, ఈ సంస్థ తమ వార్షిక ఆదాయంలో నుంచి గణనీయమైన వాటిని సామజిక సంస్థాగత బాధ్యత రూపంలో ఆరోగం, ఉచిత విద్య నిరుపేదలకు గృహ నిరాణం మహిళా సాధికారిత, ఇంకా పర్యావరణ రక్షణ విభాగాలలో తమవంతు సాయం అందిస్తుంది. మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ ఆభరణాల విక్రయ వారంలో ఒక ప్రత్యేకత ఏర్పచుకుంటూ ఇండియా, సింగపూర్, జీసీసీ, యూ ఎస్ ఎ దేశాలలో 300 కి పైగా షోరూములతో విస్తరించుకొని ముందుకు సాగుతుంది అని స్టోర్ హెడ్ అహ్మద్ సోఫీ వివరించారు.

## ఆయుష్మాన్ భారత్ జన్ ఆరోగ్య కార్డ్ కొరకు దరఖాస్తులు స్వీకరణ

మేడిపల్లి, ఫిబ్రవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం ఆయుష్మాన్ భారత్ జన్ ఆరోగ్య యోజన పథకాన్ని ప్రవేశపెట్టారు. ఆయుష్మాన్ భారత్ జన్ ఆరోగ్య కార్డ్ కొరకు దరఖాస్తులు స్వీకరణ ప్రక్రియను హబ్సిగూడ డివిజన్ గాంధీ గిరిజన బస్తీలో స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ ప్రారంభించగా రామంతాపూర్ డివిజన్ కామాక్షి పురంలో స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ప్రారంభించారు.



ఈ కార్యక్రమంలో కన్నావత్ రాజు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఏంజెల్ సెక్యూరిటీ ఫోర్స్ ట్రైనింగ్ అకాడమీ 100% ప్లేస్మెంట్స్



ప్రజాపాలన షాబాద్‌లి ాలిషాబాద్ మండల్ కాక్లూరు గ్రామ శివార్లో నూతనంగా నిర్మించబడిన ఎజెల్ సెక్యూరిటీ ఫోర్స్ ట్రైనింగ్ అకాడమీ తన పైలట్ బ్యాచ్ అభ్యర్థుల కోసం వారి ట్రైనింగ్ అకాడమీలో మొదటి పాసింగ్ అవుట్ వరేడ్ని నిర్వహించింది 81 మంది అభ్యర్థులు %ూూూ=ూ% చట్టం ప్రకారం నిరాయుధ సెక్యూరిటీ గార్డ్‌గా నైపుణ్యం సాధించి అకాడమీ నుండి ఉత్తీర్ణులయ్యారు

బ్యాచ్ కోసం శిక్షణ జాతీయ వృత్తి ప్రమాణాలు భారతదేశంలోని ప్రైవేట్ భద్రత కోసం అన్ని చట్టబద్ధమైన నిబంధనలతో సమానంగా ఉంటుంది.

అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీస్ ఛైర్మన్ శ్రీ సి భాస్కర్ రెడ్డి, ఎజెల్ సెక్యూరిటీ ఫోర్స్ ఛైర్మన్ వ్యవస్థాపకుడు డాక్టర్ విఆర్‌కె రావు ఈ కార్యక్రమాని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ విఆర్‌కె రావు మాట్లాడుతూ.. ఉత్తీర్ణులైన గార్డులందరికీ ఎజెల్ గ్రూప్‌లో 100% ప్లేస్‌మెంట్ లభించింది. ఎజెల్ సెక్యూరిటీ ఫోర్స్ ట్రైనింగ్ అకాడెమీ 100% రెసిడెన్షియల్ శిక్షణ కోసం రూపొందించబడింది మార్చి 2023 నుండి తదుపరి ఇన్‌టేక్ నుండి 250 మంది అభ్యర్థులకు వసతి కల్పించాలని ప్లాన్ చేసింది. పురుష & ఆడ అభ్యర్థులకు ప్రత్యేక నివాస సౌకర్యాలతో అత్యాధునిక మౌలిక నదుపాయాలు వరికరాలతో కూడిన, ఎజెల్ సెక్యూరిటీ ఫోర్స్ ట్రైనింగ్ అకాడెమీ ఔత్సాహిక అభ్యర్థులకు శారీరక, వృత్తిపరమైన ఉద్యోగ శిక్షణను అందించడానికి సమర్థవంతమైన భద్రతగా ఉండటానికి అవనరమైన నైపుణ్యాలను అందించడానికి ఒక సమగ్ర నదుపాయంగా ఊహించబడింది. భౌతిక మౌలిక భద్రతా అవనరాలకు సంబంధించిన అన్ని రంగాలలోని సిబ్బందినీ ఇక్కడ తయారు చేయడం జరుగుతుందిలి

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ ప్రభుత్వ కార్మిక శాఖ కమిషనర్ డాక్టర్ ఈఎల్ గంగాధర్, గౌరవ అతిథులుగా MEPSC సీనియర్ మేనేజర్ శ్రీ అభిషేక్ సక్సేనా, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, SHO షాబాద్ శ్రీ గురువయ్యగౌడ్ హాజరయ్యారు.

## శ్రీశ్రీ హరిహర మహా క్షేత్రం దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేదీ 24ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని మంచాల గ్రామంలో శ్రీశ్రీ హరిహర మహా క్షేత్ర దేవాలయ పుననిర్మాణ శంకుస్థాపన



మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, రంగారెడ్డి జిల్లా బారాసా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణా రెడ్డి, ఎంపీపీ శ్రీమతి నర్మదా , పి ఎ సి ఎస్ చైర్మన్ బుస్సు పుల్లా రెడ్డి , మండల బారసా అధ్యక్షులు చీరాల రమేష్, గ్రామ సర్పంచ్ శ్రీ జగన్ రెడ్డి , ఎంపిటిసి ఎడమ నరేందర్ రెడ్డి, మండల గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజాసేవే లక్ష్యం 9 సార్లు రక్తదానం - చిట్యాల నవకాంత్



జగిత్యాల, ఫిబ్రవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి): సమాజ సేవకుడు రాఘవపేట్ గ్రామ వాసి చిట్యాల నవకాంత్ తొమ్మిది సార్లు రక్తదానంచేసి మానవత్వాన్ని చాటుకున్నారు. యువతకు పిలుపునిస్తూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, రక్తం ఇవ్వడం వల్ల ఎలాంటి ప్రాబ్లమ్స్ ఉండవని పైగా రక్తం శుద్ధి జరిగి భవిష్యత్తులో దాతలకు ఎలాంటి దీర్ఘకాలిక వ్యాధులు దరిచేరవని తెలియజేశారు.

## సాగర్ జలాలతో చెరువులు నింపాలి మందా సైదులు రైతు సంఘం జిల్లా నాయకులు

మధిర రూరల్ ఫిబ్రవరి25 ప్రజాపాలన ప్రతినిధి: మధిర మండలంలోని పలు గ్రామాల చెరువులను సాగర్ జలాలతో నింపాలని, సాగర్ ఆయకట్టు చివరి పొలాల వరకు సాగర్ జలాలు అందించాలని కోరుతూ లితెలంగాణ రైతు సంఘం మధిర మండల కమిటీ ఆధ్వర్యంలో



స్థానిక తాసిల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు మందా సైదులు మాట్లాడుతూ మధిర మండలంలోని పలు గ్రామాలలో వేసంగి వరి మిర్చి మొక్కజొన్న చెరుకు రైతులు చివరి పొలాల వరకు నీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. పంట చేతికందే ఈ సమయంలో నీళ్లు అందక పంట నష్టం జరుగుతుంది ఏమోనని ఆందోళనలో రైతులు ఉన్నారని అధికారులు అర్థం చేసుకొని వెంటనే స్పందించాలని వారాబంధిని ఎత్తివేసి నిరాటంకంగా సాగర్ జలాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వంగవీడు అల్లినగరం గ్రామస్తులు ఆందోళన బాట పట్టారని అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లిరైతు సంఘం నాయకులు కుక్క మోహన్ రావు కార్మిక సంఘం నాయకులు పడకంటి మురళి విద్యార్థి యువజన సంఘం నాయకులు వడ్రానపు మధు మద్దాల ప్రభాకర్‌లి మరియు రైతులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను కోల్పోయి అనాధ గా మిగిలిన చిన్నారి ఆలేఖ్య కు అండగా ఏ.బీ.జే.ఎఫ్

కోరుట్ల, ఫిబ్రవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రం లో ఈర్ల ఆలేఖ్య ( వయస్సు: 14 ) తండ్రి ఆనంద్ ఆరోగ్యం బాగాలేక దాదాపు ఒక సంవత్సరం క్రితం చనిపోయాడు. అలాగే తల్లి లక్ష్మి కూడా ఇటీవల వారం రోజుల క్రితం చనిపోయింది ఆలేఖ్య అనాధగా మారిపోయిందని వివిధ పత్రికలలో ప్రచురిమైన విషయం తెలిసిందే. శుక్రవారం రోజున అలేఖ్య కు తక్షణ సహాయం క్రింద జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఇంద్రాల హరీష్ చేతుల మీదుగా 12,000/- రూపాయలను అందిచారు. రానున్న రోజుల్లో అలేఖ్య చదువులకు సంబధించిన విషయంలో అఖిల భారత జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా కమిటీ అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఇంద్రాల హరీష్, ఉపాధ్యక్షులు కాశిరెడ్డి వెంకట్ రెడ్డి, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు వనతడుపుల మహాతేజాలు పాల్గొన్నారు.



# కన్నాపూర్లో బిజెపి శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్

శంకరపట్నం ఫిబ్రవరి 24 ప్రజాపాలన విలేఖరి: శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో శుక్రవారము బిజెపి శక్తి కేంద్ర ఇంచార్జ్ జంగా జైపాల్ అధ్యక్షతన కార్నర్ మీటింగ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధీగా బిజెపి జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి హాజరై మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ అన్ని వర్గాల సంక్షేమాని కృషి చేస్తున్నారని అలాగే



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించి చెప్పటం జరిగింది. రాష్ట్రంలో కెసిఆర్ నిరంకుశ పాలన వల్ల బిఆర్ఎస్ పార్టీ ప్రజల్లో పూర్తిగా విశ్వాసం కోల్పోయిందని, రానున్నది బిజెపి ప్రభుత్వమేనని తెలిపారు బూత్ స్థాయిలో పార్టీని మరింత బలం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్ ,మండల జనరల్ సెక్రెటరీ దాసరపు నరేందర్ ,ఎలకపల్లి సంపత్ , మండల ఉపాధ్యక్షులు పిన్ రెడ్డి సంపత్ రెడ్డి ,జానపట్ల రాజిరెడ్డి ,పెసర అర్జున్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కనకం సాగర్, మండల్ సోషల్ మీడియా కన్వీనర్ చుక్కల శ్రీకాంత్ ,సొసైటీ డైరెక్టర్ కాల్వ రమణారెడ్డి, బూత్ అధ్యక్షులు, రాజు, కాటం సమ్మిరెడ్డి, రాజిరెడ్డి, రమణారెడ్డి, శివారెడ్డి వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ పేదల కష్టాలను తీర్చే పార్టీ

## -భూ పోరాట కేంద్రంలో గుడిసె వాసులకు వైద్య సదుపాయాన్ని కల్పించిన,

## -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే రామస్వామి

చేవెళ్ల ఫిబ్రవరి 24, (ప్రజాపాలన):- రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూ పోరాటం 11వ రోజు చేరుకోగా, గుడిసె వాసుల కోసం వైద్య సదుపాయం ఏర్పాటు చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే రామస్వామి.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఇండ్ల స్థలాలు కావాలని గత 11 రోజులుగా సిపిఐ పేదల పక్షాన గుడిసెలు వేయించి భూ పోరాటం నిర్వహిస్తున్నదని పేదలు నిరంతరం రాత్రి .పగలు గుడిసెలలో ఉంటున్నారని వారికి ఎలాంటి అనారోగ్య పరిస్థితులు ఎదురైన తక్షణమే ఆదుకోవడానికి వైద్య శిబిరాన్ని ఈరోజు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.





ప్రభుత్వం ఇప్పటికైనా పేదల పక్షాన ఆలోచన చేసి వేసుకున్న పేదలందరికీ పట్టా సర్టిఫికెట్లు అందజేసి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

సిపిఐ పార్టీ అంటే ఒక విప్లవ పార్టీ కాదు పేదలకు ఎలాంటి కష్టాలు వచ్చినా ఆదుకునే ఒక గొప్ప సామాజిక లక్ష్యాన్ని కలిగిన పార్టీ సిపిఐ పార్టీ అని ఆయన కొనియాడారు.

గుడిసె వాసులకు న్యాయం కోసం భవిష్యత్తులో చేవెళ్ల పట్టణంలోని జాతీయ రహదారులను దిగ్బంధన చేయడానికి కూడా వెనకాడబోమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వడ్ల సత్యనారాయణ సిపిఐ మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి మండల కార్యదర్శి మల్లేష్ సిపిఐ సీనియర్ నాయకులు డాక్టర్ శౌరీలు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మంజుల విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీంపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| ఎన్.బండయ్య | - | చేవెళ్ల | - | 9959032940 |
| నరేందర్ | - | చేవెళ్ల | - | 9490148304 |
| ఎం.పరమేష్ | - | శంకరపల్లి | - | 7989723793 |
| జి.అర్జున్ | - | శంకరపట్నం | - | 7386777544 |
| ఎం.యాదయ్య | - | చేవేళ్ల నియోజకవర్గం | - | 8328236516 |
| ఎం.మురళీ | - | షాబాద్ | - | 9989770468 |
| తల్లాడ బాబురావు | - | వైరా | - | 9848236015 |
| ఈశ్వర్ రవితేజ పసుపులేటి | - | రూరల్ మధిర | - | 6305269141 |
| భుక్య శ్రీనివాస్ | - | బోనకల్ | - | 8688810293 |


# పలు కుటుంబాలను పరామర్శించిన ప్రముఖ వైద్యులు డా.కోట రాంబాబు

మధిరఫిబ్రవరి 25 ప్రజాపాలన ప్రతినిధి నియోజవర్గ పరిధిలోమొదటిగా గాంధీనగర్ కాలనీ నందు పాస్టర్ రాజారత్నం అనారోగ్యంతో ఉండగా వారిని పరామర్శించి వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారిని పరీక్షించి వారు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు



వివరించారు. వైద్యం పరంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా అండగా ఉంటాను అని ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందించారు.అనంతరం సలీంద్ర వెంకటజలం కుమార్తె ఉష అనారోగ్యంతో ఉండగా ఆమెను పరామర్శించారు. ఆమె ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి ఆర్థిక సహాయం అందించారు.

రాంబాబు వెంట కిలారు మనోహర్ సీతారామయ్య కొండపల్లి శేఖర్ రెడ్డి గోగుల శ్రీను బోరుగడ్డ లక్ష్మీనారాయణ వార్డు మెంబర్ పిట్టల రవికిరణ్ నాగేశ్వరావు చల్లా వెంకటేష్ రామలింగయ్య అచ్చయ్య రమేష్ గొడుగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల సిఐ ప్రవీణ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

కోరుట్ల, ఫిబ్రవరి 24 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కోరుట్ల సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు చేపట్టిన మద్దినేని ప్రవీణ్ కుమార్ ని సిఐ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు మ్యాదరి లక్ష్మణ్, సరికెళ్ల నరేష్, కోరుట్ల మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సైదు గంగాధర్,యూత్ కాంగ్రెస్ నాయకులు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జి ముహమ్మద్ నసీర్ లు పాల్గొన్నారు.



# అంబేద్కర్ కు నివాళులు అర్పించిన జడ్పీటీసీ ప్రమీల..

తల్లాడ, ఫిబ్రవరి 24 (ప్రజా పాలన న్యూస్): ఖమ్మం జడ్పి కార్యాలయంలో నూతనంగా ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. జడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల జడ్పిటిసి లతోపాటు తల్లాడ మండల జడ్పిటిసి దిరిశాల ప్రమీల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను గుర్తించి ఇలా విగ్రహాలను ఏర్పాటు చేయటం చాలా సంతోషకరమన్నారు.



# తక్కువ ఖర్చుతో ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా సరుకు రవాణా

మధిర ఫిబ్రవరి 25 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు ఆర్టీసీ వారి ఆధ్వర్యంలో సరుకులు రవాణా లాజిస్టిక్స్ ఏటీఎం వేణు గోపాల్ అతి తక్కువ ఖర్చుతో వేగంగా భద్రంగా మీకు అతి చేరువగా టి ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్ ద్వారా సరుకు రవాణా చేయబడును అని లాజిస్టిక్స్ ఏటీఎం వేణు గోపాల్అన్నారు. శుక్రవారం మధిర బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన లాజిస్టిక్ నూతన పిసిసి ఏజెంట్ కౌంటర్ ను ప్రారంభించిన అనంతరం




ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా సరుకు రవాణా సుదూర ప్రాంతాలకు సైతం తక్కువ సమయంలో చేరవేయడం జరుగుతుందని అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాలలో కూడా లాజిస్టిక్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మధిర పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అతి తక్కువ ఖర్చుతో వేగంగా భద్రంగా సరుకు రవాణా చేయడంలో టిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ ముందుందని వారు పేర్కొన్నారు. లాజిస్టిక్స్ పాయింట్ ప్రారంభించిన అనంతరం మధిర పురవీధులలో మైకుల ద్వారా లాజిస్టిక్ కరపత్రాలు అందజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర డిపో మేనేజర్ దేవదానం, లాజిస్టిక్స్ ఏటీఎం ఎం వేణుగోపాల్, రీజనల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ హరి వర్మ, పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాలో విద్యార్థులకు పర్వతారోహణ శిక్షణ

## జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఉపేందర్

వికారాబాద్ బ్యూరో 24 ఫిబ్రవరి ప్రజాపాలన : యాదాద్రి భువనగిరి జిల్లాలో విద్యార్థులకు పర్వతారోహణ శిక్షణ ఇప్పించనున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఉపేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లాలోని కళాశాల



వసతి గృహాలకు చెందిన 100 మంది విద్యార్థులను రెండు బస్సులలో పర్వతారోహణ శిక్షణ కొరకు యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి ఖిల్లాకు తీసుకొని వెళ్లడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ అధికారితో పాటు ముఖ్య అతిథిగా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి హాజరు కావటం జరిగింది. సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భీమ్ రాజు వసతి గృహాల సంక్షేమ అధికారులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనదారులు సకాలంలో పన్ను చెల్లించాలి

- పన్ను చెల్లించని వాహనాలు 4,769.
- తనిఖీలో పట్టుబడితే రూ. 200 అదనపు అపరాధ రుసుము
- మార్చి 2023 వరకు పూర్తి పన్ను చెల్లించాలి
- వికారాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 24 ఫిబ్రవరి ప్రజాపాలన : వాహనదారులు సకాలంలో పన్ను చెల్లించాలని వికారాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 4,769 పన్ను చెల్లించని వాహనాలు తిరుగుతున్నాయని స్పష్టం చేశారు. అలాంటి వాహనాలు తనిఖీలలో పట్టుబడితే 200 రూపాయలు అపరాధ రుసుముతో మొత్తం 300 రూపాయలు పన్ను చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆయా వాహనాలకు సంబంధించి సుమారు 3,50,23,190 రూపాయలు పన్ను బకాయిలు ఉన్నాయని తెలిపారు. కావున వాహన యజమానులు సకాలంలో పన్నులు చెల్లించ గలరని రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి సూచించారు. రవాణా వాహనాల పన్నులు కోట్ల రూపాయలలో పేరుకుపోవడంతో ఉన్నత అధికారుల ఆదేశాలతో ప్రత్యేక తనిఖీలు ముమ్మరం చేశామని వివరించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రమాణ వాహన యజమానులు పన్నులు చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకు పోతున్నాయని గుర్తు చేశారు. మార్చి-2023 వరకు పూర్తి పన్ను బకాయలు వసూలు చేయాలనే లక్ష్యంతో వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పన్ను బకాయలు ఉన్న వాహనదారులు తమంతట తాముగా ఈ సేవ కేంద్రంలో పన్ను చెల్లిస్తే బకాయాలకు 50% శాతం అపరాధ రుసుముతో చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించారు. వాహనదారులు తనిఖీలో పట్టుబడితే మాత్రం 200% శాతం రూపాయలు అదనంగా చెల్లించాల్సి వస్తుందని అన్నారు.

## క్రీడలు ఆడటం వలన మనిషి ఒక సానుకూల దృక్పథాన్ని కలిగి ఉంటాడు: ఎస్సై తేజావత్ కవిత

### ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో పిల్లలకు మండల స్థాయి క్రీడా పోటీలు



బోనకల్, 24 ప్రజా పాలన ప్రతినిధి: ఎఫర్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలో పాఠశాలల పిల్లలకు శుక్రవారం శుక్రవారం క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎస్సై తేజవత్ కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోని పిల్లలకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని, క్రీడలు పిల్లల యొక్క మానసిక, శారీరిక వికాసానికి ఎంతో దోహదం చేస్తాయని, క్రీడలు ఆడటం వలన మనిషి ఒక సానుకూల దృక్పథాన్ని కలిగి ఉంటాడని అన్నారు.పోటీలో పాల్గొనుటకు వచ్చిన పిల్లలలో ఎక్కువమంది ఆడపిల్లలు ఉండటం చూసి ఆమె సంతోషం వ్యక్తం చేశారు. క్రీడలు ఆడే వ్యక్తి ఒక లక్ష్యం కోసం పని చేస్తాడని ఆ విధంగా జీవితంలో తను అనుకున్న స్థాయికి ఎదుగుతారని క్రీడలు ఆడని వ్యక్తి ఎటువంటి లక్ష్యం లేకుండా జీవితంలో స్థిరపడకుండా ఉంటారని, ఇలాంటి ఉదాహరణలు చూస్తే మన చుట్టూ ఉన్న సమాజంలో చాలా ఉన్నాయని అన్నారు. ఈ పోటీలకు మండలంలోని అన్ని పాఠశాలల నుండి బాలురు, బాలికల జట్లు వచ్చాయనీ, బాలురకు కబడ్డీ పోటీలను, బాలికలకు ఖో ఖో పోటీలను నిర్వహించడం జరిగింది. సెమీ ఫైనల్ , ఫైనల్ మ్యాచ్ లు చాలా ఉత్కంఠగా సీనియర్ జట్లకు ఏమాత్రం తీసిపోని విధంగా జరగటం విశేషం అని అన్నారు. ఈ పోటీలలో బాలికల ఖో ఖో విభాగంలో మొదటి బహుమతిని బోనకల్ హైస్కూల్ కు చెందిన బాలికల జట్టు, రెండవ బహుమతిని ముష్టికుంట్ల హైస్కూల్ కు చెందిన బాలికల జట్టు గెలుపొందడం జరిగింది. కబడ్డీ విభాగంలో మొదటి బహుమతిని ముష్టికుంట్ల హైస్కూల్ కు చెందిన బాలుర జట్టు, రెండో బహుమతిని కలకోట హైస్కూల్ కు చెందిన బాలురు జట్టు గెలుపొందింది.

## ఖదీర్ ఘటనపై నిరసన తెలిపిన బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్







ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేదీ 24ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సుప్రీం కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ ఖదీర్ ఖాన్ చావుకి కారణమైన పోలీసు యంత్రాంగం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోకపోవడంపై నిరసన తెలియజేసి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్ గారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఖదీర్ ఖాన్ చావుకు కారణమైన పోలీసు అధికారులను కేవలం సస్పెండ్ చేసినంత మాత్రాన న్యాయం జరిగినట్లు కాదు. కేసు నమోదు చేసి హంతకులైన నేరస్థులకు కఠిన కారాగార శిక్ష వేయాలి. ఇలాంటి అమానవీయ ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చట్టాలను సవరించాలి. ఖదీర్ ఖాన్ కుటుంబ సభ్యులకు కోటి రూపాల ఎక్స్ గ్రేషియా, భార్యకు ప్రభుత్వ ఉద్యోగం,పిల్లల చదువు బాధ్యత,డబల్ బెడ్రూం ఇళ్లు ,ఒక ఎకరం భూమిని ప్రకటించి వెంటనే అందజేయాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తున్నది. గతంలో మరియమ్మ, మక్కా మసీదు విచారణ పేరుతో అమాయక ముస్లీం యువకులను వేధించడం లాంటి ఘటనల ద్వారా ప్రజల ప్రాణాలను బలితీసుకుంటోన్న ఉదంతాలను కూడా బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ కార్యక్రమంలో.. మైనారిటీ సోదరులు హైమద్, సమీర్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లింగం స్వేరో జిల్లా కార్యదర్శి అసెంబ్లీ ఇంచార్జ్ లిపల్లాటి రాములు , అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గోవగళ్ళ దాన్ ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు బంగారిగల్ల మహేందర్ ఇబ్రహింపట్నం మండల అధ్యక్షులు మచ్చ మహేందర్ , అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి చిత్రం కృష్ణ , బంగారి మైసయ్య , గ్యార రవి గ, పోల్కంపల్లి సెక్టార్ నాయకులు పెద్ద ముత్తని గణేష్ గంగిరెడ్డి సుధాకర్ రెడ్డి , మునుగనూర్ బాబయ్య , తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి వెళ్లి అడిగి తెలుసుకుంటున్న బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి









ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేదీ 24ప్రజాపాలన ప్రతినిది: ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత 8సంవత్సరాల నుంచి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందరికి అందుతున్నాయా? ఎవరైనా ఇంకా మిగిలిపోతున్నారా ప్రతి గ్రామంలో, అన్ని వర్గాల ప్రజలను కలుసుకుంటూ.. గడప గడపకు తిరుగుతూ చేసిన పనులను వివరించటానికి.. చేయాల్సిన పనులను తెలుసుకోవటానికే ఈ ప్రగతి నివేదన యాత్ర. ప్రగతి నివేదన యాత్రను ఆనందీశ్వరుని ఆశీస్సులు తీసుకొని జనవరి 22న యాచారం మండలం నందివనపర్తి గ్రామం నుంచి ప్రారంభించి ఫిబ్రవరి 23న ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామానికి చేరుకోవటం జరిగింది. ఈరోజు వరకు 3మండలాలు, 33రోజులు 58గ్రామాలు, 439కిలోమీటర్లు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, అన్ని వర్గాల ప్రజల మద్దతుతో, మీడియా వారి సహకారంతో యాచారం, మంచాల, ఇబ్రహీంపట్నం మండలాలలో ప్రగతి నివేదన యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకోవటం జరిగింది. 439కిలోమీటర్లు నడిచింది నేనైనా, నడిపించింది ముమ్మాటికి మీరే అని ఈసంధర్భంగా తెలియజేస్తున్నాను.ప్రగతి నివేదన యాత్రకు అన్ని మండలాల నుంచి, అన్ని వర్గాల నుంచి సంపూర్ణ మద్దతు వస్తుందని, నేను ఉదయం గ్రామాల్లోకి వచ్చినప్పుడు ఎండను సైతం లెక్క చేయకుండా, అదేవిధంగా కొన్ని గ్రామాలలో రాత్రివూట 8, 9గంటలైనా అవ్వతాతలు, చంటిపాపలను ఎత్తుకొని మాఅక్కచెల్లెమ్మలు నాకోసం ఎదురు చూశారు అని బంటి తెలిపారు. కొంతమంది నాయకులు కేవలం ఎన్నికల సందర్భంగా ఓట్లకోసం వస్తారు, ఓట్లు అయిపోగానే భయపడతారు. తిరిగి గ్రామంలో ఉన్న ప్రజలు, వారి సమస్యల గురించి తెలుసుకునే నాథులే ఉండరు, అందుకే ఈవ్యవస్థ, పరిస్థితులు మారాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్టాలలో, ఇబ్బందులలో తోడుగా ఉంటాను. ప్రగతి నివేదన యాత్రలో భాగంగా నేను గ్రామాలలో తిరుగుతున్నప్పుడు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. రైతన్నలను కలిసినప్పుడు మాకు పెట్టుబడి కోసం ఒకరి దగ్గర చేతులు చాచే పరిస్థితి లేకుండా రైతుబంధు వస్తుంది మా కష్టాలు తిరాయని, కొందరికి రైతుభీమా వచ్చింది కేసీఆర్ మమ్మల్ని ఆదుకున్నారని అన్నారు. అవ్వతాతలు మాకు ఫించన్లు వస్తున్నాయని.. ఈరోజు సీఎం కేసీఆరే మాకు పెద్దకొడుకని అన్నారు. ఎవరైతే ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చేరి లక్షల రూపాయలు ఖర్చు చేసిన వారికి ప్రభుత్వం సహాయం చేసి ఆదుకోవటానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇచ్చారు దీంతో మాకు కేసీఆర్ ఆపద్బాంధువుడని కొందరు అన్నారు.యువకులను అడిగితే.. ఫీజ్ రీయింబర్స్మెంట్ ద్వారా మేము ఉన్నత చదువులు చదువుతున్నామని, అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగాలకు, పోటీపరీక్షలకు చదువుకునేవారు ఎంకేఆర్ పౌండేషన్ ద్వారా ఉచితంగా కోచింగ్, ఫుడ్, మెటీరియల్ మరియు అన్ని రకాల వసతులను కల్పిస్తున్నారని అన్నారు. ప్రగతి నివేదన యాత్ర యాచారం, మంచాల, ఇబ్రహీంపట్నం మండలాల్లో విజయవంతం కావటానికి సహకరించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, యువకులకు మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రగతి నివేదన యాత్ర రేపటి నుంచి ఆదిభట్ల మున్సిపాలిటీలోకి ప్రవేశిస్తుంది. కావున బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మరియు మీడియా మిత్రులు ఇదేవిధంగా సహకరిస్తూ విజయవంతం చేయాలని కోరుతూ... ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల జెడ్పిటిసిలు. మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్లు, డైరెక్టర్స్, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్స్, వివిధ మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శిలు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీ ఆర్ ఎస్ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు యువజన నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహం ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మల్రెడ్డి నిరంజన్ రెడ్డి

ఇబ్రహింపట్నం ఫిబ్రవరి తేదీ 24ప్రజాపాలన ప్రతినిధి: శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మల్రెడ్డి నిరంజన్ రెడ్డి ఈరోజు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని దండుమైలారం గ్రామంలో రేణుక ఎల్లమ్మ, కేతమ్మ భ్రమరాంబిక దేవి మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ కార్యక్రమంలో పాల్గొన్న మల్రెడ్డి నిరంజన్ రెడ్డి మంచాల జడ్పిటిసి నిత్యా నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ కమిటీ సభ్యులు మల్రెడ్డి నిత్య నిరంజన్ రెడ్డి దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ భగవంతుని కృపతో ,పాడి పంటలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశ్వరి జంగయ్య ముదిరాజ్,ఆలయ కమిటీ చైర్మన్ లింగం యాదవ్,మరియు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు కమలాకర్ రెడ్డి, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎంపీ నామా..

కొణిజర్ల, ఫిబ్రవరి 24 (ప్రజా పాలన న్యూస్): ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు కొణిజర్ల మండలంలో పలు



శుభకార్యాలలో శుక్రవారం హాజరయ్యారు. సింగరాయపాలెం గ్రామానికి చెందిన అద్దంకి గిరీష్ మనిషా నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు దొడ్డపనేని రామారావు, తాళ్లూరి చిన్న పుల్లయ్య, పొట్టపల్లి జీడయ్య, ఏలూరి శ్రీనివాసరావు, బాణాల వెంకటేశ్వరరావు, సుడా డైరెక్టర్ బండారు కృష్ణ, లకావత్ దేవేందర్ పాల్గొన్నారు.

## కమనీయం,రమణీయం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణోత్సవం

రాయికల్,ఫిబ్రవరి24(ప్రజాపాలనప్రతిని): రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో చివరి రోజు అయిన శుక్రవారం నాడు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం కమనీయంగా, రమణీయంగా కన్నుల పండుగగా అర్చకులు వేదమంత్రోచ్చారణలతో కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. రాయికల్ మండల నలుమూలల నుంచి వచ్చిన భక్తులు శ్రీలక్ష్మీనరసింహస్వామి గోవిందా,జై శ్రీమన్నారాయణ! అంటూ భక్తిశ్రద్ధలతో తిలకించారు. ఆలయ నిర్వహణ కమిటీ అన్నదానకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మండల ఎంపీపీ సంధ్యారాణి, వైస్ ఎంపీపీ మహేశ్వరరావు, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఉప సర్పంచ్ అన్నవేనివేణు, ఫ్యాక్స్ చైర్మన్ ఏనుగుముత్యంరెడ్డి, బిజెపి నాయకులు గంగారెడ్డి, ఆలయచైర్మన్ సంకోజిశ్రీనివాస్, అర్చకులు కృష్ణ ,శ్రీనివాస్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.





## వేసవి దృష్ట్యా త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 24, ప్రజాపాలన : వేసవి కాలం సమీపిస్తున్న దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ పథకం క్రింద ప్రతి ఇంటి శుద్ధజలం అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, సి.ఈ. %ఇ% ఎస్.ఈ. జ్ఞానుకుమార్, నీటి పారుదల శాఖ ఈ. ఈ. అంజన్ రావు, ఈ. ఈ. (గ్రిడ్) మధుసూదన్, జిల్లా పరిషత్ వైస్చర్మన్ సత్యనారాయణతో కలిసి మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.







# పరశురామ్ టైమ్ మామూలుగా లేదుగా




టాలీవుడ్ లో టైమ్ ని బట్టి డిమాండ్ మారుతూ వుంటుంది. ఆ డిమాండ్ కు తగ్గట్టే స్టార్స్ అయినా డైరెక్టర్స్ అయినా భారీగా పారితోషికాలు పెంచేస్తూ వుంటారు. టైమ్ బాగుంటే మరింతగా పెంచేస్తూ షాకుల మీద షాకులిస్తుంటారు. ప్రస్తుతం దర్శకుడు పరశురామ్ ఇదే తరహాలో డిమాండ్ చేస్తూ షాకులిస్తున్నాడట. వివరాల్లోకి వెళితే... సూపర్ స్టార్ మహేష్ తో పరశురామ్ తెరకెక్కించిన మూవీ 'సర్కారు వారి పాట'. బ్యాంకింగ్ వ్యవస్థలోని లోపాల నేపథ్యంలో రూపొందించారు.కాన్సెప్ట్ మంచిదే కానీ దాన్ని పరశురామ్ ఎగ్జిక్యూట్ చేసిన విధానం ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేకపోయింది. దీంతో 'సర్కారు వారి పాట' బ్లాక్ బస్టర్ అవుతుందని ఆశలు పెట్టుకున్న మహేష్ తీవ్ర అసంతృప్తికి గురికావల్సి వచ్చింది.ఈ నేఫథ్యంలో ఈ మూవీ తరువాత పరశురామ్ కు తదుపరి ప్రాజెక్ట్ ని పట్టుకోవడం కష్టంగా మారింది. ఫైనల్ గా పరశురామ్ ఒకేసారి కాస్త అటు ఇటుగా రెండు క్రేజీ ప్రాజెక్ట్ లని ఫైనల్ చేసుకోవడం విశేషం.ఇందులో విజయ్ దేవరకొండతో ఓ ప్రాజెక్ట్.. తమిళ హీరో కార్తితో మరో ప్రాజెక్ట్ ని ఫైనల్ చేయించుకున్నాడు.ఇటీవలే చెన్నై వెళ్లి హీరో కార్తికి కథ వినిపించిన పరశురామ్ అక్కడికక్కడే ఫైనల్ చేయించుకున్నాడట.అంతే కాకుండా ఈ మూవీకి 'రెంచ్ రాజు' అనే టైటిల్ ని కూడా ఖరారు చేసినట్టుగా తెలుస్తోంది. వచ్చే ఆగస్టులో ఈ మూవీని సెట్స్ పైకి తీసుకెళ్లాడానికి ప్లాన్ కూడా రెడీ చేశారట. ఈ ప్రాజెక్ట్ ని ఏకే ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై అనిల్ సుంకర నిర్మించనున్నారట.అయితే ఈ మూవీకి పరశురామ్ ఏకంగా 20 కోట్లు డిమాండ్ చేస్తున్నాడని ఇన్ సైడ్ టాక్. తెలుగు తమిళ భాషల్లో ఏక కాలంలో రూపొందనున్న ద్విభాషా చిత్రం కాడం వల్లే పరశురామ్ 20 కోట్లు డిమాండ్ చేశారట. తన డిమాండ్ కు మేకర్స్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా ఇండస్ట్రీ వర్గాల సమాచారం. 'గీత గోవిందం' 100 కోట్లు కలెక్ట్ చేయడంతో 10 కోట్లు తీసుకున్న పరశురామ్ ఆ తరువాత 'సర్కారు వారి పాట'కు 13 లీసుకున్నారట. రీసెంట్ గా విజయ్ దేవరకొండ – దిల్ రాజు ప్రాజెక్ట్ కు 15 కోట్లు డిమాండ్ చేసిన పరశురాం ..కార్తి మూవీకి 20 డిమాండ్ చేస్తున్నాడట. 'ఊపిరి' తరువాత సోలో హీరోగా తెలుగులో మరో ప్రాజెక్ట్ చేయని కార్తి చాలా కాలంగా తెలుగులో సినిమా చేయాలని ఎదురు చూస్తున్నాడు. పరశురామ్ చెప్పిన కథ నచ్చడంతో కార్తి మరో ఆలోచన లేకుండా తెలుగు తమిళ భాషల్లో ఈ మూవీ చేద్దామని గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడట. ఈ మూవీ కోసం కార్తీకి కూడా ఏకే ఎంటర్ టైన్ మెంట్స్ భారీ స్థాయిలో పారితోషికం ఇవ్వనున్నట్టుగా తెలుస్తోంది.

## బాలయ్య 108" పై లేటెస్ట్ బజ్.!





ప్రస్తుతం నందమూరి నటసింహం నందమూరి హీరోగా నటించిన లేటెస్ట్ భారీ హిట్ సినిమా "వీరసింహా రెడ్డి" చిత్రం ఓటిటి లో వచ్చి మరోసారి సెన్సేషనల్ హిట్ గా నిలిచింది. ఇక ఈ సినిమా తర్వాత అయితే బాలయ్య తన కెరీర్ లో 108వ సినిమాని చేస్తున్న సంగతి తెలిసిందే. దర్శకుడు అనీల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఈ సినిమా పై కూడా సాలిడ్ అంచనాలు ఉండగా ఆల్రెడీ మేకర్స్ సినిమా షూటింగ్ చాలా మేర కంప్లీట్ చేశారు.అయితే అనుకోని రీతిలో నందమూరి కుటుంబంలో తీరని విషాదం నెలకొనడంతో షూటింగ్ ని బాలయ్య కాస్త బ్రేక్ ఇచ్చారు. మరి ఇప్పుడు మళ్ళీ బాలయ్య ఎప్పుడు నుంచి షూట్ స్టార్ట్ చేయనున్నారని తెలుస్తుంది. బాలయ్య అయితే ఈ సినిమా ఈ మార్చ్ 12 నుంచి అయితే రీస్టార్ట్ చేయనున్నట్టుగా తెలుస్తుంది. అక్కడ నుంచి మళ్ళీ రెగ్యులర్ షూట్ స్టార్ట్ కాగా అనుకున్న సమయానికి సినిమా రిలీజ్ ఉంటుందని తెలుస్తుంది. ఇక ఈ సినిమాకి కూడా థమన్ సంగీతం అందిస్తుండగా షైన్ స్క్రీన్ సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

# ఫైర్ బ్రాండ్ ధరణి ఊర మాస్ అవతార్!





నేచురల్ స్టార్ నాని నటిస్తున్న లేటెస్ట్ మూవీస్ యాక్షన్ డ్రామా 'దసరా'. గత ఏడాది 'అంటే సుందరానికి' అంటూ రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ తో ప్రేక్షకుల ముందుకొచ్చిన నాని ఈ ఏడాది మాత్రం 'దసరా'తో పక్కా మాస్ మసాలా యాక్షన్ డ్రామాతో ప్రేక్షకులని సర్ ప్రైజ్ చేయబోతున్నాడు. సింగరేణి బొంగు గునుల నేపథ్యంలో సాగే ఈ మూవీలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించింది. సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ మూవీ ద్వారా న్యూ టాలెంట్ శ్రీకాంత్ ఓదెల దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు.ఇంత వరకు విడుదల చేసిన ప్రచార చిత్రాలు టీజర్ సినిమాపై అంచనాల్నిపెంచేసింది. గోదావరి ఖని కి సమీపంలో వున్న ఈర్లపల్లి నేపథ్యంలో సాగే ఓ ఊర మాసీవ్ లవ్ స్టోరీ ఇది. పాన్ ఇండియా మూవీగా తెలుగుతో పాటు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో భారీ స్థాయిలో మార్చి 30న విడుదల కాబోతోంది. శుక్రవారం హీరో నాని పుట్టిన రోజు. ఈ సందర్భంగా చిత్ర బృందం హీరో నాని మాసీవ్ అవతార్ కు సంబంధించిన ఓ పోస్టర్ ని విడుదల చేసింది.అంతే కాకుండా ఈ మూవీ నుంచి నాని పోషిస్తున్న ధరణి పాత్రకు సంబంధించిన ఓ వీడియోని కూడా విడుదల చేసింది. కోల్ మైన్స్ లో ఓ బ్యాచ్ తో కలిసి నాని క్రికెట్ ఆడుతూ విన్నింగ్ షాట్ ని కొడుతున్న వీడియో ఆకట్టుకుంటోంది.బౌన్సింగ్ బాల్ ని అదే స్థాయిలో గాల్లోకి ఎగిరి నాని హిట్ షాట్ గా మార్చిన తీరు థియేటర్లలో విజిల్స్ వేచించేలా వుంది. షాట్ అనంతరం బ్యాట్ ని గాల్లోకి విసిరేసి యాటిట్యూడ్ చూపిస్తూ మాసీవ్ అవతార్ లో నాని వెళుతున్న తీరు టెర్రిఫిక్ గా వుంది.ఈ వీడియోలోని అదే స్టిల్ ని కూడా మేకర్స్ విడుదల చేశారు. సినిమాలో నాని ధరణి అనే ఊర మాస్ లేబర్ క్యారెక్టర్ లో నటిస్తున్నాడు. లుంగీ పైకి ఎగ్గట్టి.. కళ్లకు బ్లాక్ గాగూల్స్ ధరించి నడుముకి రెండు 90 ఎం.ఎల్ బ్యాటిల్స్.. కట్టుకుని బీడీని స్టైల్ గా వెలిగిస్తూ ఫైర్ బ్రాండ్ గా కనిపిస్తున్న నాని మాసీవ్ అవతార్ మాస్ కి పూనకాలు తెప్పించేలా వుంది. నాని వస్తుంటే చుట్టు పక్కల మాస్ డప్పులు మోగిస్తూ వెల్కమ్ చెబుతున్న తీరు కూడా మాస్ ని పిచ్చెక్కిస్తోంది. ఈ సినిమాకు మించి నానిని ఊర మాసీవ్ అవతార్ లో ప్రజెంట్ చేస్తున్న ఈ మూవీపై హీరో నాని భారీ అంచనాలే పెట్టుకున్నాడట. ఈ మూవీతో పాన్ ఇండియా స్టార్ గా మారాలనే పట్టుదలతో వున్నాడట. మార్చి 30న భారీ స్థాయిలో ఐదు భాషల్లోవిడుదలకు రెడీ అవుతున్న ఈ మూవీ ప్రమోషన్స్ ని కూడా మాసీవ్ గా స్టార్ట్ చేయబోతున్నారు. నాని శుక్రవారం 38 ఏళ్లు పూర్తి చేసుకుని 39వ ఇయర్ లోకి అడుగుపెడుతున్నాడు. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా 39 ఏరియాల్లో 'దసరా' మాసీవ్ ఇన్ స్టాలేషన్ అంటూ ప్రమోషన్స్ కి తెరలేపుతున్నారు.

# బడ్జెట్ తక్కువే కానీ దుమ్ము రేపుతున్న శాండిల్ వుడ్!




ఒకప్పుడు కన్నడ సినిమాలంటే మిగతా భాషల ప్రేక్షకులకే కాదు. మేకర్స్ కి కూడా చాలా చిన్న చూపు ఉండేది. తెలుగులో తమిళంలో అలాగే ఇతర భాషల్లో సూపర్ హిట్ అయిన సినిమాలను తక్కువ బడ్జెట్ తో తక్కువ క్వాలిటీతో కన్నడంలో రీమిక్స్ చేసి రిలీజ్ చేసేవాళ్లు అయితే తర్వాత పరిస్థితులు మారాయి. రాజ్ కుమార్ వంటి హీరోలు వచ్చిన తర్వాత కొంత ఒరిజినల్ కంటెంట్ తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. కానీ వారి తరంలో జరగని పనులు వారి కుమారుల తరంలో జరుగుతున్నాయి.ఈ మధ్యకాలంలో కన్నడ సినీ పరిశ్రమలో తెరకెక్కుతున్న సినిమాలు కేవలం కన్నడ ప్రేక్షకులను మాత్రమే కాదు. పాన్ ఇండియా లెవెల్ లో ఇతర భాషల ప్రేక్షకులను కూడా అలరిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. మిగతా భాషలతో పోలిస్తే చాలా తక్కువ బడ్జెట్ తో లిమిటెడ్ బడ్జెట్ తో మంచి ఔట్ పుట్ తీసుకొస్తున్న విషయం కూడా అందరూ గమనించే ఉంటారు.ఈ మధ్యకాలంలో వచ్చిన కేజిఎఫ్ పార్ట్ 1 పార్ట్ 2 సుదీప్ హీరోగా వచ్చిన విక్రాంత్ రోనా రక్షిత్ శెట్టి హీరోగా వచ్చిన 777 చార్లీ రిషబ్ శెట్టి హీరోగా వచ్చిన కాంతార సినిమాలు ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చి అలరించగా ఉపేంద్ర హీరోగా వస్తున్న కబ్జా సినిమా కూడా ప్రేక్షకులంలో అంచనాలు రేకెత్తించే విధంగా ఉంది.ఇక తాజాగా అర్జున్ మేనల్లుడు చిరంజీవి సర్జ తమ్ముడు ధృవ సర్జా హీరోగా నటించిన మార్టిన్ సినిమాకి సంబంధించిన టీజర్ నిన్న రిలీజ్ అయింది.ఈ టీజర్ కూడా ప్రేక్షకులలో అంచనాల పెంచే విధంగా సాగింది. అంటే కన్నడ సినీ పరిశ్రమ నుంచి మరో హార్ట్ మూవీ తెలుగు ప్రేక్షకులు ముందుకు రాబోతుందని అర్థమైంది. ఈ సినిమాని కేవలం తెలుగు కన్నడ భాషలోనే కాదు పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

# హండ్రెడ్ స్పీడ్ తో రిస్క్ చేసిన మెగా హీరో!



మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ సినిమా థియేటర్లలోకి వచ్చి చాలా రోజులే అవుతోంది. 'రిపబ్లిక్' మూవీతో2021లో ప్రేక్షకుల ముందుకొచ్చి సాయి ధరమ్ తేజ్ ఆ తరువాత బైక్ ప్రమాదానికి గురి కావడంతో తను చేయాల్సిన సినిమా సెట్స్ పైకి వెళ్లడానికి చాలా సమయం తీసుకోవాల్సి వచ్చింది. ఆరు నెలల విరామం తరువాత ప్రాణాంతకమైన యాక్సిడెంట్ నుంచి కోలుకున్న సాయిధరమ్ తేజ్ మళ్లీ సెట్ లో అడుగు పెట్టారు.ఆయన నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ 'విరూపాక్ష'. కార్తిక్ వర్మ దండు ఈ మూవీ ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సంయుక్తమీనన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీకి 'కాంతార' ఫేమ్ బి. అజనీష్ లోక్ నాథ్ సంగీతం అందిస్తున్నారు. పాన్ ఇండియా మూవీగా తెలుగు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో భారీ స్థాయిలో రిలీజ్ కానున్న ఈ మూవీని ఏప్రిల్ 21న భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు.గత కొంత కాలంగా స్టార్ హీరోల లీగ్ లోకి రావాలని విశ్వప్రయత్నాలు చేస్తున్న సాయి ధరమ్ తేజ్ 'విరూపాక్ష' మూవీతో పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ పై కన్నేశాడు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.ఇదిలా వుంటే ఇప్పటికే ప్రచార చిత్రాలతో అంచనాల్ని పెంచేసిన ఈ మూవీ పాన్ ఇండియా వైడ్ రిలీజ్ కు టైమ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్స్ ని మొదలు పెట్టింది.ఇందులో భాగంగా 'విరూపాక్ష' మూవీ కోసం ఓ రిస్కీ సీన్ లో ఎలాంటి డూప్ లేకుండా సాయి ధరమ్ తేజ్ చేసిన సాహసానికి సంబంధించిన గ్లిమ్స్ ని 'కరేజ్ ఓవర్ ఫియర్' పేరుతో మేకర్స్ విడుదల చేశారు. ఒక చిన్న చెరువు కట్ట.. పక్కనే పెద్ద లోయ..దానిపై ఎలాంటి డూప్స్ లేకుండా హండ్రెడ్ స్పీడుతో హీరో సాయిధరమ్ తేజ్ బైక్ ని నడిపారట. ఏ చిన్న తప్పు జరిగినా హీరో సాయి ధరమ్ తేజ్ చెరులో పడిపోవచ్చు.. లేదా లోయలో అయినా పడే ఛాన్సెస్ ఎక్కువ. యాక్సిడెంట్ నుంచి కోలుకున్న సాయి ధరమ్ తేజ్ తాను అనుభవించిన భయం నుంచి బయటపడాలన్న కృత నిశ్చయంతో టీమ్ డైరెక్టర్ ప్రొడ్యూసర్ డూప్ తో చేద్దామని వారించినా లేదు నేనే చేస్తాను.. నేనే చేయాలి అంటూ సాయిధరమ్ తేజ్ బిగ్ రిస్క్ చేశాడట. దీనికి సంబంధించిన వీడియోని 'కరేజ్ ఓవర్ ఫియర్' అనే పేరుతో విడుదల చేశారు. ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. ఇదిలా వుంటే ఇప్పటికే రికార్డు స్థాయిలో బిజినెస్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఏప్రిల్ 21న భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా రిలీజ్ కు రెడీ అవుతోంది.




## "పొన్నియిన్ సెల్వన్ 2 వాయిదా.?

కోలీవుడ్ సినిమా దగ్గర మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ గా ప్లాన్ చేసిన భారీ పాన్ ఇండియా సినిమా "పొన్నియిన్ సెల్వన్" కోసం తెలిసిందే. లెజెండరీ దర్శకుడు మణిరత్నం డ్రీం ప్రాజెక్ట్ గా తెరకెక్కించిన ఈ సినిమా తమిళ నాట సంచలన రికార్డులు నమోదు చేసింది. మరి రెండు భాగాలుగా ప్లాన్ చేసిన ఈ సినిమా ఆల్రెడీ మొదటి భాగంతో తో వండర్స్ సెట్ చేయగా తమిళ్ ఆడియెన్స్ రెండో భాగం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమా ని కూడా ఆల్రెడీ మేకర్స్ ఈ ఏప్రిల్ 28నే రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేసేసారు. దీనితో ఇంత తర్వగా రిలీజ్ అంటూ అంతా ఒకింత షాకయ్యారు. కానీ ఇప్పుడైతే ఈ సినిమా వాయిదా పడినట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. మరి ఈ సినిమాకి అయితే టెక్నికల్ పరంగా ఇంకా చాలా పనులు పెండింగ్ లో ఉండగా ఈ కారణం చేత అయితే సినిమా వాయిదా పడిందనే టాక్ వినిపిస్తుంది. మరి దీనిపై మేకర్స్ ఏమన్నా క్లారిటీ ఇస్తారేమో చూడాలి.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989